

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ష్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 332 | కర్నూలు | గురువారం జనవరి 01 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

## జనవరి 8న మంత్రివర్గ సమావేశం

## కీలక అంశాలపై చర్చించే అవకాశం



అమరావతి,డిసెంబర్31 కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంచిన అచ్చన్న



శ్రీకాకుళం,డిసెంబర్3 : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్ధిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మన బాధ్యత

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మంత్రి దుర్గేశ్



కాకినాడ,డిసెంబర్31 కుటుంబాలను నిలబెట్టి.. సేవలందించిన వృద్ధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. వృద్ధులకు గౌరవం ఇవ్వడం మన బాధ్యతని అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం కూడా వారికి ప్రాధాన్యత ఇస్తూ ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడులో బుధవారం పలువురు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 2 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే పుష్కరాలకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

## వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక

నెల్లూరు,డిసెంబర్31( : ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం



భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మీరే.. మమతపై బీజేపీ ఫైర్

కోల్‌కతా: కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ బాస్ బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది ఆమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని



అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.అమిత్‌షా వర్సెస్ మమత బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# చీకటి పాలన నుంచి.. పారదర్శక పాలన దిశగా..

ఎన్టీఆర్ జిల్లా: కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.



# పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

## విభజన చట్టం ప్రకారం వస్తువ్రుల పంపిణీ

హైదరాబాద్,డిసెంబర్31 ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాక్రి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.



# సంపాదకీయం

## రాజకీయ వ్యూహాలు.... కుటుంబ బంధాలు !

మహారాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయంగా దూరంగా ఉన్న అన్నదమ్ములు ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే మళ్లీ ఒక్కటయ్యారు. ఈ కలయిక మహారాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2026 ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వీరిద్దరూ కలిసి పనిచేయాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ముంబైలోని శివాజీ పార్క్ సమీపంలో ఉన్న శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే స్మారక చిహ్నం వద్ద ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకే కారులో రాజ్ థాకరే ఇంటి నుంచి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది కేవలం ఒక కుటుంబ సమావేశం మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ మార్పులకు సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విభేదాలు, వ్యక్తిగత అపార్థాల కారణంగా విడిపోయిన ఈ కుటుంబం మళ్లీ కలవడం మరాఠీ ఓటర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రత్యేకంగా ఏక్‌నాథ్ షిండే వర్గంతో తీవ్రంగా పోరాడుతున్న ఉద్ధవ్ థాకరేకు, తమ్ముడు రాజ్ థాకరే మద్దతు లభించడం ఒక పెద్ద ప్లస్ పాయింట్‌గా కనిపిస్తోంది. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉద్ధవ్ థాకరే రాజకీయ భవిష్యత్తుకు అత్యంత కీలకంగా మారాయి. ఎందుకంటే ఈ ఎన్నికల్లో గెలుపు సాధిస్తేనే శివసేన అసలైన వారసుడు ఎవరు అన్న విషయం ప్రజల్లో స్పష్టతకు వస్తుంది. మరాఠీ మనుషుల హక్కుల కోసం, ముంబై ఆత్మగౌరవం కోసం తామంతా ఒక్కటయ్యామని ఈ ఇద్దరు నాయకులు ప్రకటించారు. కులమతాలకు అతీతంగా ముంబై ప్రజలందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని శివసేన నాయకులు పేర్కొన్నారు. విడిపోయి పోరాడితే అది ఇక్కడి అమరవీరులకు చేసే అవమానమని కూడా వారు స్పష్టం చేశారు. రాజ్ థాకరే తన ప్రసంగంలో ఐక్యతను బలంగా చాటారు. వ్యక్తిగత అపార్థాల కన్నా మహారాష్ట్ర గౌరవమే ముఖ్యమని అన్నారు. సీట్ల పంచకాలు కన్నా ముంబై ప్రయోజనాలే తమకు ప్రాధాన్యత అని, నాసిక్ వంటి ఇతర కార్పొరేషన్లలో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ పొత్తు ద్వారా ముంబై పీఠాన్ని తప్పకుండా దక్కించుకుంటామని రాజ్ థాకరే ధీమా వ్యక్తం చేశారు. అయితే ఈ రాజకీయ పొత్తు ద్వారా నిజంగా లాభం ఎవరికీ? నష్టం ఎవరికీ? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ కలయిక వల్ల లాభం నేరుగా ముంబై ప్రజలకు చేరుతుందా? లేక ఈ ఇద్దరు సోదరులకు, వారిని నమ్ముకున్న నాయకులకు మాత్రమే పరిమితమవుతుందా? అన్న సందేహాలు ఉన్నాయి. మరోవైపు, ఈ పొత్తు వల్ల షిండే వర్గానికి, అలాగే మహారాష్ట్రలోని ఇతర రాజకీయ పార్టీలకు ఇది పెద్ద సవాల్‌గా మారనుంది. మరాఠీ ఓటు బ్యాంక్ మళ్లీ ఒకే చోట చేరితే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, థాకరే బ్రదర్స్ కలయిక కేవలం ఒక కుటుంబ పునర్మిళనం మాత్రమే కాదు. ఇది మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపు. దీని ఫలితం ముంబై మున్సిపల్ ఎన్నికలతో పాటు, రాష్ట్ర రాజకీయాల దిశను కూడా నిర్ణయించనుంది. ఈ పొత్తు ద్వారా ఎవరు గెలుస్తారు, ఎవరు నష్టపోతారు అన్నది కాలమే తేల్చాలి. కానీ ఇప్పటికైతే, ఈ కలయిక మహారాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా కొనసాగుతోంది. 2023లో ఎన్సీపీ చీలిక తర్వాత ఉప్పు-నిప్పులా విడిపోయిన బాబాయ్-అబ్బాయ్ (శరద్ పవార్, అజిత్ పవార్) మళ్లీ చేతులు కలిపారు. రాబోయే పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం రెండు వర్గాలు కలిసి పోటీ చేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గడియారం, ట్రంపెట్ గుర్తులు ఇప్పుడు ఏకమయ్యాయి. పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది" అని ఆయన పేర్కొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పింప్రి-చించ్వాడ్ ప్రాంతం దశాబ్దాలుగా పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1999 నుంచి 2017 వరకు ఇక్కడ పవార్ల హవానే నడిచింది. అయితే 2017లో బీజేపీ ఈ కోటను కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు ఆ పాత వైభవాన్ని తిరిగి తెచ్చుకోవడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పొత్తుకు సిద్ధం అయ్యాయి. కేవలం కుటుంబం కలవడమే కాకుండా.. ఓట్లు చీలిపోకుండా చూసి బీజేపీని దెబ్బకొట్టాలనేది వీరి మాస్టర్ ప్లాన్. సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇప్పటికే ముగిశాయని.. త్వరలోనే తుది జాబితా విడుదల చేస్తామని అజిత్ పవార్ స్పష్టం చేశారు. ఈ పొత్తుపై మహాయుతి కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. బీజేపీ నేత నవనీత్ రాణా మాట్లాడుతూ.. "అజిత్ పవార్ ఎప్పుడూ శరద్ పవార్ మాట వింటారని మాకు తెలుసు. ఇప్పుడు వారు కలవడం సంతోషకరం. త్వరలోనే శరద్ పవార్ కూడా ఎన్డీయేలో చేరుతారని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అయితే ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం మాత్రం దీనిని తీవ్రంగా విమర్శించింది. మహారాష్ట్ర ప్రజలు కేవలం 'ఇంటి పేరు' చూసి ఓట్లు వేయరని.. అభివృద్ధి చేసే వారికే పట్టం కడతారని షైనా ఎన్‌సి వంటి నేతలు ఎద్దేవా చేశారు. ముంబై, పుణెతో పాటు పింప్రి-చించ్వాడ్ సహా మొత్తం 29 మున్సిపల్ కార్పొరేషన్లకు 2026 జనవరి 15వ తేదీన పోలింగ్ జరగనుంది. మరుసటి రోజు అంటే జనవరి 16వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. నామినేషన్ల దాఖలుకు డిసెంబర్ 30 చివరి తేదీ కావడంతో.. పవార్ల పొత్తు ప్రకటన అభ్యర్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పుణె రీజియన్‌లో పట్టు సాధించేందుకు 'పవార్ పరివార్' వేసిన ఈ ఎత్తుగడ ఏ మేరకు ఫలిస్తుందో చూడాలి.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ,





ఎమ్మిగనూర్, డిసెంబర్, 31 (శ్రీ చక్ర):- పట్టణంలోని 5వ వార్డు లో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మరియు తదితరులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను నిరంతరాయంగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వార్డులో నడుచుకుంటూ పలుచోట్ల పర్యటించి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, లైటింగ్ ఉ మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ,మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా పథకం, వైద్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి చేరే విధంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టౌన్, వార్డు నాయకులు, మునిసిపల్ కమిషనర్, సిబ్బంది, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు..

### -రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులతో ర్యాలీ-సీఐ రామానుజులు



మంత్రాలయం, డిసెంబర్ 31, (శ్రీచక్ర) :మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సిఐ రామాంజులు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు, మండల కేంద్రమైన మంత్రాలయం లో రోడ్డు ప్రమాదాలు నివారణకై పాఠశాల , జూనియర్ కళాశాల విద్యార్థుల తో కలిసి స్థానిక పోలీసు స్టేషన్ నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం తాగి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడం తో వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. డిసెంబర్ 31వ అర్థరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవని తెలిపారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవన్నారు. ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున , పాఠశాల పీడీ రవీంద్ర , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు , హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ , పాల్గొన్నారు.

## కార్మిక శాఖ కు వెంటనే " సెస్ " చెల్లించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు , డిసెంబర్ 31 (శ్రీచక్ర ): అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలు చేయిస్తున్న నిర్మాణ పనులకు సంబంధించిన ఖర్చు మొత్తం నుండి ఒక శాతం సెస్ ను కార్మిక శాఖకు వెంటనే చెల్లించాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి చైర్మన్ గా వ్యవహరిస్తూ జిల్లా కార్మిక శాఖ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమం కొరకు సెస్ ఆక్ట్ 1996 ను మరియు నిబంధనలు 1998 ను రూపొందించారు. భవన నిర్మాణ చట్టం ప్రకారం పది మంది కంటే ఎక్కువ మంది పని చేసే పనుల యందు నిబంధనల మేరకు వారు ఖర్చు చేసే మొత్తం నుండి ఒక శాతం సెస్ ను మినహాయించి ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ శాఖ కార్మిక సంక్షేమ బోర్డు , విజయవాడ కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలాన్ రూపంలో కానీ డ్రాఫ్ట్ రూపంలో కానీ చెల్లించవలసిందిగా ఆదేశించారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత భవన మరియు ఇతర కార్మికుల సంక్షేమానికి వెచ్చిస్తుందని కావున వెంటనే సెస్ చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రోడ్లు భవనాల శాఖ , పంచాయతీరాజ్ అధికారులను ఫోన్ ద్వారా మరియు జిల్లా పరిషత్ , జిల్లా పంచాయతీ అధికారి మరియు మున్సిపాలిటీ మొదలగు శాఖలను మీ పనుల యందు జరుగుతున్న పనులకు సంబంధించి ఒక శాతం సెస్ ను మినహాయించుకుని ఒక వారం లోగా వెంటనే కార్మిక శాఖ సంక్షేమ విజయవాడ , బోర్డుకు చెల్లించవలసిందిగా ఆదేశించారు. అలాగే ఆ వివరాలను నివేదిక రూపంలో కలెక్టర్ కు అందజేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ సీతాలక్ష్మి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పనుల యందు సెస్ సక్రమంగా వస్తూ ఉన్నదని మిగిలిన పెద్ద శాఖ లందు సరిగా రావడం లేదని కావున ఆ శాఖల వారు చేస్తున్న పనుల మొత్తానికి సెస్ ను మినహాయించు కోవాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏమాత్రం పనులు జరిగి బిల్లులు చెల్లించడం జరిగినది ఆ మొత్తానికి మరియు వచ్చే ఆర్థిక సంవత్సరంలో జరిగే పనులకు చెల్లించే బిల్లులకు సంబంధించి విడివిడిగా సెస్ ను జమ చేయించవలసిందిగా కోరుతూ అందుకు సంబంధించిన ప్రొఫార్మాలను పూర్తిచేసి కార్మిక శాఖ కార్యాలయాలకు పంపవలసిందిగా అధికారులను కోరారు. మెంబర్ కన్వీనర్ డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ కు , అధికారులకు సెస్ వివరాలు , చేయవలసిన విధి విధానాలు సమర్పించవలసిన ప్రొఫార్మాల గురించి వివరించారు. ఈ సమావేశానికి జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లు సీతా లక్ష్మి మరియు సాంబశివ , డెప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు , జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , డ్వామ పిడి వెంకటరమణయ్య , డిప్యూటీ కమిషనర్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి , ఇంచార్జ్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ కృష్ణ , అడిషనల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , ఎడి ఇండస్ట్రీస్ డేనియల్ , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డిపిఓ భాస్కర్ , సిపిఓ భారతి , జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్ర రావు , పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ ప్రహ్లాద రాయులకు తెప్పోత్సవం

మంత్రాలయం, డిసెంబర్ 31,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తెప్పోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తెప్పోత్సవంలో భాగంగా శ్రీ ప్రహ్లాద రాయలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోనేటిలో ఊరేగించారు.



## ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి..

### -టీడీపీ ఇన్చార్జ్ ,ఎన్. రాఘువేంద్ర రెడ్డి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి. లక్ష్మన్న , బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి



మంత్రాలయం , డిసెంబర్ 31,(శ్రీచక్ర) : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి. లక్ష్మన్న , బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో కూటమి నేతలు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నామని వాటితో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో నడిపిస్తూ ఎన్నో సంక్షేమ పథకా లు అమలు చేస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ , టిడిపి అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, కల్లుదేవకుంట సహకార సంఘం డైరెక్టర్ లక్ష్మన్న , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వీరేష్ ఎల్లెల్సీ వైస్ చైర్మన్ ,చంద్ర, టిడిపి మహిళా నాయకురాలు లక్ష్మి, సచివాలయం సిబ్బంది మరియు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు



మంత్రాలయం, డిసెంబర్ 31,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన మంత్రాలయం శ్రీ రాఘ వేంద్ర స్వామి మఠంలో బుధవా రం ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుభుదేం ద్ర తీర్థులు ఆధ్వ ర్యంలోశ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందా వనా న్నికివిశేషఅభిషేక పూజలు నిర్వహిం చారు. అంతకు ముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు పసుపు, కుంకుమార్చన పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ మూల రామ దేవతా మూర్తు లకు విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా శ్రీ మంచాలమ్మను దర్శించు కుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బంగారు పల్లకిలో బృందావన ప్రతిమను ఉంచి మఠం ప్రకారం లో ఊరేగించారు. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయల ను,కొయ్య,వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించి, ఉయ్యాల మంటపంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు.

## తాహాశిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు



కోట :డిసెంబర్31(శ్రీచక్ర): కోట మండలంలోని స్థానిక తహాశిల్దార్ కార్యాలయంలో గూడలి గ్రామానికి చెందిన పలు వురు మహిళలు కే.జే జే రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా కోట మండలం గూడలి గ్రామానికి చెందిన జి.కోటమ్మ,ఎమ్. ప్రభావతి ,టి .పెంచలమ్మ, ఆములూరు. నాగార్జున్ లు కలిసి కేక్ కట్ చేసి తహసీల్దార్ కు పూలమాల లు,శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా కోట మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలో చేయాలని కొనియాడారు. అనంతరం తాహాశిల్దార్ కటారి.జయ జయ రావు ఆయా మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన దేవాలయ శాఖ కమిషనర్.

రామచంద్రపురం, డిసెంబర్ 31(శ్రీచక్ర)ద్రాక్షారామ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగిన సంఘటన స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈమేరకు బుధవారం ఆయన ద్రాక్షారామం చేరుకుని సప్తగోదావరి సమీపంలో గల శివలింగాన్ని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన తెలిసిందే దీంతో కమిషనర్ ఇక్కడ జరిగిన సంఘటనపై సంబంధిత అధికారులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. కమిషనర్ వెంట కాకినాడఉప కమిషనర్ డిఎల్విరమేష్ బాబు , కోనసీమ అసిస్టెంట్ కమిషనర్ శవి. సత్యనారాయణ , తదితరులు ఉన్నారు ఈమేరకు విషయాన్ని ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని తెలియజేసారు.

## పదవి విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఆర్మ్డు రిజర్వుడు విభాగం లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు బుధవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు ను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి,జ్ఞాపికనుఅందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు మధుసుధన్ రావు, కేశవరెడ్డి, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సై ప్రదీప్, పదవి వీరమణ పొందిన పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్పెషల్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి గృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖలలో వచ్చిన పిర్యాదుల పరిష్కారం కొరకు సర్వే ఉ ల్యాండ్ రికార్డుల కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన నూతన స్పెషల్ కంట్రోల్ రూమ్ (కంప్లైంట్ సెల్) ను జిల్లా కలెక్టర్ డా.సిరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి గృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖల వినతులు, పిర్యాదులు గురించి మరియు ఆయా శాఖలలో అమలు చేస్తున్న పథకాల అమలు చేయుటకు సలహాలు తీసుకొనుటకు 24 గంటలు అందుబాటులో ఉండి ఆర్థికేతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని, నిధులు అవసరం వున్న సమస్యలు ప్రభుత్వం కు పంపుటకు నివేదిక లు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు స్పెషల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ద్వారా వచ్చిన 109 కాల్స్ లో 99 పరిస్కారం అయ్యాయని, పిఎచ్సీ లలో డాక్టర్ల హాజరు ను వీడియో కాల్స్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, పత్రికలలో వివిధ శాఖలపై వచ్చిన వార్తలపై సంబంధిత శాఖధికారుల ద్వారా సమస్యల పరిష్కారం చేయుటకు తీసుకున్నచర్యలపైనివేదికలుతీసుకొనడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారిణి వెంకట నారాయణమ్మ,సెట్కూరుసీఈఓడా.కె.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**గ్రామసభల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని 141 గ్రామాల్లో జనవరి 2 వతేదీనుండి9 వ తేదీ వరకు నిర్వహిం చనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్ర తో ఉన్న 94090 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జనవరి 3వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రాక

**ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ పకడ్బందీగా ఏర్పాట్లు చేయండిxజిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**



కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్నారని, ఈ సందర్భంగా రైతులతో సమా, సభ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యుల పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను క పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న సభలో పాల్గొననున్నారని, సమావేశపు వేదిక ఏర్పాటు, స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, లెవెలింగ్ చేయించాలని, తాగునీటి సదుపాయాలు, భోజన సదుపాయాలు, సౌండ్ సిస్టం ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అందించనున్న ఉల్లి పంట నష్ట పరిహారం పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు. సభ నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మంచి భవిష్యత్తుకు పునాది

**విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): పదవ తరగతి మంచి భవిష్యత్తుకు పునాది అని, విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం కల్లూరు మండలం ఏ. గోకులపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 100 రోజుల ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేసి, 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు..సి, డి గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారిని బాగా చదివించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి, ఎలా చదవాలి, మార్కులు ఎలా తెచ్చుకోవాలి అని కలెక్టర్ అవగాహన కల్పించారు.పబ్లిక్ పరీక్షలకు కేవలం 70 రోజుల సమయం మాత్రమే ఉందని, విద్యార్థులు అప్రమత్తం అయి, చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి రోజు వివిధ నిర్వహించే యూనిట్ టెస్ట్ ల్లో సమాధానాలు రాయలేని వాటిని పదేపదే చదివి, రాయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. వివిధ సబ్జెక్ట్ లలో సులభంగా ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి అని చిట్కాలను చెప్పారు. ప్రతి ఒక విద్యార్థి కచ్చితంగా 85 శాతం మార్కులు తెచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. వంటగదిని కలెక్టర్ పరిశీలిస్తూ ఈరోజు మెనూ ప్రకారం ఏ భోజనం చేశారని కలెక్టర్ వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. వంటగదిని చాలా శుభ్రంగా ఉంచుకున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు..ముందుగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో డిసెంబర్ మాసంలో 2,37,235 మందికి రూ.104.23 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

**జనవరి 1వ తేది నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 235 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 104.23 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలో అల్లా బి, పెద్ద శబాసిం సాహెన్, తిరుపాలు లకు వృద్ధాప్య పెన్షన్, మహమ్మద్ రెహం, కైరున్ బి లకు వికలాంగుల పెన్షన్, కలాం కు అన్న అభయ హస్తం పెన్షన్, శ్రీనివాసులు కు కిడ్నీ వ్యాధి గ్రస్తుల పెన్షన్, వెంకటేష్ కు పూర్తి స్థాయి వైకల్యం పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1వ తేది నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా, అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు..ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# క్రమ శిక్షణతో మెలగాలి

**చట్టాల గురించి తెలుసుకోవాలి ... సాంకేతిక వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి ట్రైనీ కానిస్టేబుల్స్ కు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నూతనంగా ఎంపికై, శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు (డిటిసి) విచ్చేసిన 205 మంది ఎపిఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం దిశా నిర్దేశం చేశారు. క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కర్నూలు అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎపిఎస్పీ ట్రైనీ పోలీసులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముందుజాగ్రత్తలతో టిటి ఇంజెక్షన్ లు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ట్రైనీ కానిస్టేబుల్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ సమయంలో క్రమశిక్షణతో మెలగాలన్నారు. కొత్త కొత్త నేరాలకు అనుగుణంగా పోలీసులు మరింతగా సాంకేతిక వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు.సమన్వయంతో, మానవతా దృక్పథంతో పని చేసి, సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే ఆ రాష్ట్రం బాగుండి అభివృద్ధి చెందుతుందని సిఎం తెలిపారన్నారు. కానిస్టేబుళ్ళు క్షేత్ర స్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. 9 నెలల పాటు శిక్షణ లో ఔట్ డోర్, ఇండోర్ శిక్షణతో పాటు టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆయుధాల వినియోగం పట్ల శిక్షణ ఇస్తామన్నారు.మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసు ఉన్నతాధికారులు శిక్షణలో మార్పులు చేసారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో పొందిపర్చిన ప్రతీ అంశం కూడా మిమ్మలను వృత్తిపరంగా నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే అని గ్రహించాలన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ / డి టి సి ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు డిటిసి డిఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సిఐలు , ఆర్ఐలు , ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ఇతర సిబ్బంది, అమిలియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# పేదలకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయి :డా.శంకర్ శర్మ

కర్నూలు, డిసెంబర్ 31 (శ్రీచక్ర): పేదలకు తనవంతు సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కర్నూలు సమీపంలోని జీ.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్దనున్న టీజీ. వెంకటేష్ కాలనీలోని కృపా వృద్ధాశ్రమంలో వృద్ధులకు డాక్టర్. శంకర్ శర్మ దుపట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం చలి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. పేద వృద్ధులకు తన వంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేశానన్నారు. వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న అబ్రహం ను డాక్టర్. శంకర్ శర్మ ఈసందర్భంగా అభినందించారు. వృద్ధాశ్రమాన్ని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పేద వృద్ధులకు ఎలాంటి సహాయం కావాలన్న తనవంతు సహాయం చేస్తానని తెలిపారు. జనవరి నెలలో కృపా వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు ఇస్తానని డాక్టర్. శంకర్ శర్మ హామీ ఇచ్చారు. వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారికి స్వీట్లు పంపిణీ చేశారు.




## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి రూ. 64 వేల ఆర్థిక సహాయం

మంత్రాలయం, డిసెంబర్ 31,(శ్రీచక్ర): మృతి చెందిన సందీప్ అనే స్నేహితుడి కుటుంబానికి 2004-2005 సంవత్సరం లో కలసి 10వ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు బుధవారం రూ. 64 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందీప్ ను, భార్య, బంధువులు అందరూ కలిసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రిలో చేర్పించారు. అయితే కోలుకోలేక సందీప్ డిసెంబర్ 3వ తేదీన మృతి చెందాడు.మిత్రుడి మరణ వార్త విన్న 2004-2005 లో పదవ తరగతిలో సందీప్ తో కలసి చదువుకున్న రాఘన్న, దస్తగిరి, వీరేష్, లక్ష్మికాంత్ రెడ్డి, చిరంజీవి, రామకృష్ణ, రాఘవేంద్ర, ప్రాణేష్ అనే పూర్వపు విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేసిన భార్య బిడ్డలను పరామర్శించి ధైర్యం చెప్పారు.



# ముంపు బాదితులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం:ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## కలత్తూరు,పాతపాలెంలో గ్యాస్,టైలరింగ్ మిషన్లు,దుప్పట్లు,బియ్యం పంపిణీ




వరదయ్యపాలెం,డిసెంబర్ 31(శ్రీ చక్ర):కెవిబి పురం లో ఎన్టీఆర్ బరోసా ఫించన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యేకేవిబి పురం మండలంలోని పెద్ద రాయల చెరువు ముంపు బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బరోసా కల్పించారు.బుధవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కేవిబి పురం మండలంలోని కలత్తూరు,పాతపాలెం లలో పర్యటించి గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ దాతృత్వంతో ముంపు బాధిత కుటుంబాలకు గ్యాస్ సిలిండర్, టైలరింగ్ కుట్టు మిషన్లు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులను ఆదుకుంటున్న గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ తో పాటు బాధితులకు అండగా నిలుస్తూ తమ వంతు సాయం అందించిన మిగిలిన స్వచ్ఛంద సంస్థలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వంతో పాటు పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.సాటి మనుషులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలనే ఆలోచన కలగడంతో పాటు దానిని ఆచరణలో పెట్టడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే కొనియాడారు.కెవిబి పురం లో ఎన్టీఆర్ బరోసా ఫించన్ లు పంపిణీరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఒక రోజు ముందే జనవరి నెల కు సంబంధించిన ఎన్టీఆర్ బరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మండల కేంద్రమైన కెవిబి పురం లో బుధవారం ఉదయం ప్రారంభించారు.ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి వృద్ధులు,ప్రత్యేక అవసరాల వ్యక్తులు,వితంతువులు, డయాలసిస్ పేషంట్లు, ఒంటరి మహిళలకు ఫించన్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నీ రకాల పేదవారిని గుర్తించి కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అధికారులు,ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టు పట్ల హర్షం పోలీసు అధికారులను సన్మానించిన కూటమి నేతలు.





రామచంద్రపురం, డిసెంబర్ 31( శ్రీచక్ర)దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ వెనుక ప్రాంగణంలోని శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్టు చేసి, భక్తుల మనోభావాలు కాపాడారని కూటమి పార్టీ నేత మంత్రి సుభాష్ తండ్రి సత్యం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం అయన కూటమి పార్టీ నాయకులు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఇతర నాయకులతో డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పోలీసు యంత్రాగం పనితీరును, చిత్తశుద్ధిని అభినందిస్తూ రామచంద్రపురం డి.ఎస్.పి రఘువీర్, సీఐ ఎం వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు, ద్రాక్షారామం ఎస్ఐ ఎం లక్ష్మణ్ ఇతర పోలీసులను సత్యం, చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ దురదృష్టకరమైన ఈ సంఘటన, సున్నితమైన అంశాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకుని గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్ట్ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ ఘటనతో తమకు, ప్రజలకు పోలీస్ యంత్రాంగంపై మరింత నమ్మకం పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. హిందువులకు అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున శివలింగం ధ్వంసం చేయడంతో భక్తులు, ధార్మిక సంఘాలు, ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడడంతోపాటు, నిందితుడిను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు ఉండవల్లి శివ, కవల నానాజీ, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, సలాది నాయుడు, చిల్లి నాగేశ్వరరావు, ఊడుముడి బుజ్జి, గున్నం వినోద్, పలువురు పురోహితులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమి పాలనలో పవన్ లోకేష్ మార్క్ : డాక్టర్ చప్పిడి




రామచంద్రపురం, డిసెంబర్ 31( శ్రీచక్ర)సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమిపాలన సాగుతుందని ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు పంచాయతీరాజ్ అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ తనదైన రీతిలో విశేషంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి పనిచేస్తూ ఉన్నారని అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణ తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు నేనున్నాను అనే భరోసనిస్తూ ముందుకు సాగుతున్నారు న్నారు .2025 సంవత్సరంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 900 కోట్ల రూపాయలతో గుంతలు లేని రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ని తీర్చిదిద్దడం జరిగింది అలాగే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచటం అలాగే ఏ రోజైతే నారా చంద్రబాబు నాయుడు మనకు మాట ఇచ్చారో అదే రోజు నుంచి మూడు నెలలు పెంచిన పెన్షన్ కలిపి మూడు వేలు రూపాయలు కలిపి ఇవ్వడం జరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా సంవత్సరానికి 8 నుంచి 900 కోట్లు ఖర్చు చేసి స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు అన్నదాత పథకం ద్వారా రైతుకు 20,000 ఆర్థిక సహాయం ఇప్పటికే 13000 జమ చేయడం జరిగింది అలాగే యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకోవడం జరిగింది అలాగే అనేక పరిశ్రమలను తీసుకురావడం జరిగింది కొన్ని వేల కోట్ల రూపాయల పరిశ్రమల ఒప్పందము పోలవరం వచ్చే సంవత్సరం పూర్తి అయ్యేటట్టు పక్కా ప్రణాళిక అనేక పోర్టుల అభివృద్ధి అనేక పరిశ్రమల అభివృద్ధి ముఖ్యంగా అన్నమాట ప్రకారం టీచర్స్ 16000 టీచర్స్ పోస్టు భర్తీ చేయటం అలాగే ప్రస్తుతం మనమే కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇవ్వటం అలాగే మళ్లీ కానిస్టేబుల్ ఉద్యోగాలు ప్రకటన ఇవ్వటం ఇలా సంక్షేమము అభివృద్ధి రెండు సమబాలలో అభివృద్ధి చేస్తూ చంద్రబాబు నాయుడు గారు దీటైన కూటమి పాలన సాగిస్తూ ఒక వెజినరీ లీడర్ గా అయిన అవార్డ్స్ కూడా పొందడం జరిగింది అలాగే యోగా ఆంధ్రాలో కార్యక్రమంలో కార్యక్రమంలో జరిగింది ఈ విధంగా కూటమి పాలన 25 లో అనేక విధాలుగా ఆంధ్ర రాష్ట్రము ప్రగతి పథంలో నడుస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా ముందుకు సాగుతూ చంద్రబాబు నాయుడు జనరంజక పాలన చేయటం జరుగుతుందన్నారు భవిష్యత్తులో రాష్ట్రం ఇంకా మరిన్ని ప్రగతి కార్యక్రమాలతో ముందుకు వెళ్లి కూటమికి ఇంకా మంచి పేరు వస్తుందని ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు కష్టపడి పని చేయాలని చేద్దామని డాక్టర్ వెంకటేశ్వరరావు కోరారు.

## సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలి

### ఆర్డీవో అఖిలకు వినతిపత్రం అందజేసిన వైసీపీ నేతలు





రామచంద్రపురం, డిసెంబర్ 31( శ్రీచక్ర)ద్రాక్షారామంలో సప్తగోదావరి సమీపంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని పలువురు వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన పంచారామ క్షేత్రాలలో ఒకటైన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వర స్వామి వారి ఆలయం వెనుక భాగంలో, ఉత్తర దిశగా సప్త గోదావరి నది తీరంలో ఉన్న అతి పురాతన కపిలేశ్వర ఘట్టంలో ప్రతిష్ఠితమైన శివలింగాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిందని,ఈ ఘటన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యగా మారిందని పేర్కొన్నారు .అంతేకాకుండా, ఈ ఘటన అనంతరం ఆగమశాస్త్ర నియమ నిబంధనలు పాటించకుండా హడావుడిగా సాయంత్రంలోగానే మరో శివలింగాన్ని ప్రతిష్ఠించడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు .కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో పలు ప్రజా వ్యతిరేక విధానాలను వీరు తప్పుపట్టారు.ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి ,మాజీ దేవాదాయ శాఖ మంత్రి మల్లాది విష్ణు , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు, రామచంద్రపురం నియోజవర్గం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొని, ఈ ఘటనపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జనవరి 4 న కాజులూరులో హిందూ సమ్మేళనం: బిజెపి శ్రేణులు ప్రచారం



కాజులూరు, డిసెంబర్ 31( శ్రీచక్ర)2026 నూతన సంవత్సరంలో జనవరి 4 వ తేదిన కాజులూరులో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హైందవ ధార్మిక ప్రచార ధర్మకర్తలు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం కాజులూరు ఉపమండలంలో కాజులూరు, అంద్రంగి,శీల,మంజేరు,అయితపూడి, తిప్పరాజుపాలెం, చేదువాడ, తనుమళ్ళ తదితర గ్రామాలలో పర్యటించి అధిక సంఖ్యలో జన సమీకరణ చేసేందుకు కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు హైందవ ధార్మిక ప్రచార ధర్మకర్తలు అయిన బండారు బూరయ్య ఆధ్వర్యంలో కార్యదర్శులు సలాది వీరబాబు, బండారు సత్యనారాయణ ప్రచారం నిర్వహించారుఆత్మీయ హైందవ సోదర సోదరీమణులార భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం. హిందూ సంస్కృతి, హిందూ సమాజం , హిందూ సమాజాన్ని చైతన్య వంతం చేసి, సమైక్యపరచి మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) 1925లో ప్రారంభించబడినదని పేర్కొన్నారు.సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషిని, మన సఫల కార్యాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుంటూ, భవిష్యత్ సాధనా మార్గాన్ని దర్శిస్తూ,ఈ మహత్కార్యంలో హిందూ బంధువులందరూ భాగస్వామ్యం కావాలని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమానికి( ఆర్ ఎస్ ఎస్ )ప్రధాన వక్తగా అప్పాజీ విభాగ్ సహసంపర్క ప్రముఖ్,ముఖ్య అతిధిగా సద్గురువర్యులు. కీని విద్యులు శ్రీ. సామాత్య విశారదు. వాస్తు జ్యోతన్య ఉదోమణి, సువర్ణ సింహ తలాట సన్మాన గ్రహీత, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర నంది అవార్డు గ్రహీత, శ్రీశ్రీశ్రీ నిర్భయానంద గురూజీ విచ్చేస్తున్నారని తెలియజేశారు .కార్యక్రమంలో హిందూ సమ్మేళనా కమిటీ సభ్యులు పుణ్యమంతుల శివాజీ, కొండమూరి వినయ్, కోటిపల్లి వెంకట సూర్యనారాయణ, పెద్దిరెడ్డి రాంబాబు, చినకొండ, అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## సిరి వృద్ధ అనాధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేసిన అనాధ వృద్ధులకు అండగా డా. షేక్ మహబూబ్ వలి




మార్కాపురం డిసెంబర్ 31 శ్రీ చక్రమార్కాపురం చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అనాధ వృద్ధుల బాధలను గుర్తించిన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీమైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తన సొంతనిధులతోవృద్ధులకు దుప్పట్లుపంపిణీచేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగానిలిచారు. తర్లుపాడుమండలంలోని లింగారెడ్డి కాలనీలో గల సిరి అనాధ వృద్ధాశ్రమం లో నివసిస్తున్న వృద్ధులందరికీదుప్పట్లు అందజేసి, చలికారణంగావారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరాశ్రయ వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తాను" అని తెలిపారు.గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి, భారత సైన్యంలో సేవలు అందించిన అనంతరం ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.సమాజ సేవలకు గుర్తింపుగా ఆయనకు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి అవార్డులు లభించాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్గా, అలాగే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభానితో పాటు స్థానికులు పాల్గొని డాక్టర్ మహబూబ్ వలి సేవలను అభినందించారు

## సినీనటుడు నిర్మాత నారాయణమూర్తికి యాట్ల శుభాకాంక్షలు



రామచంద్రపురం, డిసెంబర్ 31(శ్రీ చక్ర) సినీ విప్లవ నటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి 73వ జన్మదినం సంధర్బంగా నియోజకవర్గం ఎం.బీ.సీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు చరవాణి ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రౌతులపూడి మండలం లోని మల్లంపేట గ్రామంలో 1953 డిసెంబర్ 31 న జన్మించిన నారాయణమూర్తి బిసి కుల వృత్తులకు సంబంధించిన, ప్రజా సమస్యల పోరాటాలకు సంబంధించిన సినిమాలు నిర్మించారు. ద్రాక్షారామ లో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరించారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రజా పోరాట సమస్యలపై సినిమాలు నిర్మించాలని ఆయనను కోరానని తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నూతన జిల్లా ఇంచార్జ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి వి.హర్షవర్ధన్ రాజు, ఐపియస్.

మార్కాపురం డిసెంబర్ 31 శ్రీ చక్రమార్కాపురంనూతనమార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో బుధవారం మార్కాపురం డి.ఎస్.పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఇన్చార్జి ఎస్పి శ్రీవి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారి తో కలిసి గౌరవ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి గారు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ వి. రాజాబాబు, ఐఏఎస్.,గారు, మారీ టైం బోర్డు దామచర్ల సత్య మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుమల అశోక్ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యే శ్రీ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ శగూదూరి ఎరీక్షన్ బాబు గారు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు జాతీయజెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై నిరంతర నిఘా, గంజాయి?డ్రగ్స్ పూర్తిస్థాయి నిర్మూలన, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన జిల్లాకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర డీజీపీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి మరియు ప్రజల భద్రత కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారచర్యలుచేపడతామన్నారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి బాధితుడికి తక్షణ న్యాయం అందేలా చర్యలు





తీసుకుంటామని తెలిపారు. అలాగే గుట్కా, గంజాయి, నాటు సారా వంటి అసాంఘిక కార్యకలాపాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం పరిసర ప్రాంతాలు, పాత బిల్డింగ్, పాత పోలీస్ క్వార్టర్స్‌లను పరిశీలించి, పోలీస్ పరిపాలన కార్యాలయాలకు ఉపయోగపడేలా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మార్కాపురం పట్టణంలోని పట్టు పరిశ్రమ శాఖ, ఎస్‌వీకేపీ కళాశాల పరిసరాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు, ఎస్బీ డీఎస్పీ చిరంజీవి, కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్‌స్పెక్టర్ దేవప్రభాకర్, మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసన్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## Xధనుర్మాసం పవిత్రమైన మాసం :సిద్దేశ్వర పీఠం స్వామి విశ్వానంద





హైదరాబాద్, డిసెంబర్ 21 (శ్రీచక్ర): మణికొండ పుప్పాలగూడలోని తన సిద్దేశ్వర పీఠంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం 16వ రోజు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి విశ్వానంద మాట్లాడుతూ ధనుర్మాసం (మార్గళి) వైష్ణవ సంప్రదాయంలో ఉషఃకాల ఆరాధన, శుద్ధ జీవనం, శరణాగతి కోసం పవిత్రమైన మాసం అన్నారు. ఈ సమయంలో శ్రీకృష్ణుడు/నారాయణుడుకి భక్తితో ప్రార్థిస్తే ధనం, ఐశ్వర్యం, శుభసంపద లభించి, మన సత్కోరికలు నెరవేరుతాయి అని భక్తులు నమ్ముతారు; మనసుకు శాంతి, ఆధ్యాత్మిక బలం కూడా పెరుగుతుందని స్వామి తెలిపారు.

# అనంతపురానికి మహర్ధశ

అనంతపురం, డిసెంబర్ 31, పారిశ్రామిక అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే నినాదంతో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రేమండ్ గ్రూప్, స్కై ఫ్యాక్టరీ, గిన్‌ఫ్రా ప్రెసిషన్, సుగ్నా స్పాంజ్ పవర్ వంటి కంపెనీలు.. భారీ పెట్టుబడులుతో యూనిట్లను నెలకొల్పడానికి ముందుకు వచ్చాయి. కాగా, ఏడాదిన్నర కాలంలోనే అనంతపురం జిల్లాలో రూ. 4,194 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పెట్టుబడులు ఆకర్షించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది ఏపీ ప్రభుత్వం. అయితే పరిశ్రమలను ఒకేచోట కేంద్రీకృతం చేయకుండా.. జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తోంది. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు పరిశ్రమల రాకతోనే ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని విశ్వసిస్తోంది. అందులో భాగంగా ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. జిల్లాకు క్యూ కట్టేలా.. రాయితీలు, ప్రోత్సాహకాలు, భూమి, నీరు కేటాయింపులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోంది. ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ. 4,194 కోట్ల పెట్టుబడులు అనంతపురం జిల్లాకు వచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 3 వేల మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు చెప్పింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో అనంతపురం జిల్లాకు పలు రకాల పెట్టుబడులు రాగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు కొన్నింటికి శంకుస్థాపన కూడా చేశారు. ప్రభుత్వం చెప్పిన వివరాల ప్రకారం.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో.. రేమండ్ గ్రూప్ మూడు యూనిట్లను నెలకొల్పనుంది. ఈ మేరకు ఆ సంస్థ రూ. 1200 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇందులో రాప్తాడు దగ్గర అప్పారెల్ పార్కు కోసం రూ. 497 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద ఆటో కాంపొనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంటు నెలకొల్పడానికి రూ. 441 కోట్లు, టేకులోడు వద్ద ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ కోసం రూ. 262 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ మూడు యూనిట్లతో.. 6,500 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపింది. స్కై ఫ్యాక్టరీ అనే సంస్థ కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం వద్ద ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వెయ్యి ట్యాక్సీల తయారీ లక్ష్యంగా ఈ యూనిట్ 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది. ఈ పరిశ్రమ ద్వారా 180 మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. దీనికి సమీపంలోనే గిన్‌ఫ్రా ప్రెసిషన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ.. బై మాడ్యూలర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారు చేసేందుకు యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ. 1,150 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థ 121 ఎకరాల్లో తయారీ యూనిట్ నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తాడిపత్రి మండలం బోగసముద్రం వద్ద కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుగ్నా స్పాంజ్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ.. మరో యూనిట్ నెలకొల్పేందుకు రూ. 1,247 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది. ఈ కొత్త తయారీ

# వల్లభనేని వంశీ మోహన్ మిస్సింగ్

విజయవాడ, డిసెంబర్ 31, వల్లభనేని వంశీ మోహన్ మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొత్త కేసులు చుట్టుముట్టడంతో అనుచరులతో కలిసి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారు. అయితే ఆది నుంచి వల్లభనేని వంశీ విషయంలో ఒక దూకుడు కనిపించింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆయన టిడిపి ఎమ్మెల్యే. పార్టీ ఫిరాయించారు సరే. కానీ అదే పనిగా చంద్రబాబుతో పాటు లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానికి ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారు. వాస్తవానికి వల్లభనేని వంశీ మోహన్ పై కొత్తగా కేసులు నమోదు చేయలేదు కూటమి ప్రభుత్వం. తనకు తానుగా చేసిన తప్పిదాలకు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు వంశీ. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులపై ఆయన దాడి చేయించారు. దీంతో ఆయనతో పాటు



అనుచరులపై కేసు నమోదు అయింది. ఎక్కడ అరెస్టు చేస్తారేమోనని ఆయన పరారీ అయ్యారు. కోర్టుల నుంచి తన అరెస్టు విషయంలో సానుకూలత వచ్చేవరకు ఆయన పరారీ లోనే ఉంటారువల్లభనేని వంశీ మోహన్ జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా అండగా నిలిచారు. టిడిపిలో గెలిచి వైసీపీలో ఫిరాయించారు. అయితే నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చంద్రబాబుతో పాటు లోకేష్ ను డామేజ్ చేయాలని చూశారు. కానీ అది వర్కౌట్ కాలేదు సరి కదా ఇప్పుడు ఇబ్బందుల్లో పడ్డారు వంశీ మోహన్. ఇప్పటికే జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. రాజకీయంగా కూడా అంత యాక్టివ్ కాలేకపోతున్నారు. మరోసారి అజ్ఞాతంలోకి అంటే ఎప్పటికైనా మళ్లీ అరెస్టు జరిగే అవకాశం ఉంది. అందుకే జగన్మోహన్ రెడ్డి గన్నవరం విషయంలో ఒక నిర్ణయానికి రాబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. వంశీని సైడ్ చేసి కొత్త నేతను తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వల్లభనేని వంశీ విషయంలో జరిగిన వ్యవహారం పై ఎవరూ నోరు మెదపడం లేదు. పైగా సానుభూతి చూపించడం లేదు. నిజంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డిని అభిమానించి.. సంప్రదాయ రాజకీయానికి అలవాటు పడిన ఏ ఒక్క నేత అప్పట్లో వల్లభనేని వంశీ వాడిన భాష, వ్యాఖ్యలను ఇష్టపడలేదు. వైయస్సార్ పార్టీ ఓటమికి ఇటువంటి నేతలే కారణం అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఇప్పుడు వల్లభనేని వంశీ మోహన్ కోసం వెయిట్ చేసే ఉద్దేశం జగన్మోహన్ రెడ్డికి లేదు. అందుకే ప్రత్యామ్నాయ నేతను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. గన్నవరంలో ప్రత్యామ్నాయ నాయకులు చాలామంది ఉన్నారు. వారందరూ యాక్టివ్ అవుతున్నారు. ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేత ఒకరు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటికే బలమైన నాయకత్వం ఉండగా గన్నవరం టిక్కెట్ ఇచ్చారు చంద్రబాబు 2014లో వల్లభనేని వంశీ మోహన్ కు. 2019లో సైతం అదే జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు గన్నవరం నియోజకవర్గం గురించి సీరియస్గా ఆలోచిస్తున్నారు. తప్పకుండా గన్నవరం నియోజకవర్గానికి కొత్త ఇన్చార్జ్ రావడం ఖాయం అని ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### మార్కాపురం జిల్లా వాసులకు కాంగ్రెస్ పార్టీ తరఫున శుభాకాంక్షలు



డిసెంబర్ 31 శ్రీ చక్రమార్కాపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కామశిక్షణ కమిటీ సభ్యులు జావిద్ అన్వర్మార్కాపురం. పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురం జిల్లా ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ బుధువారం న ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా కావాలనే లక్ష్యంతో గత10సంవత్సరాలనుండిఅనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల గొంతుకను ప్రభుత్వాలకు వినిపించేలా చేశామని పేర్కొన్నారు..కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయటం హర్షించదగ్గ నిర్ణయమని తెలిపారు..ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్య,ఉపాధి అవకాశాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఇకపై మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పెద్దఎత్తున పరిశ్రమలు ,పెట్టుబడులు రానున్నాయని,కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడి యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పారిశ్రామిక అవకాశాలు అధికంగా ఉన్న దొనకొండ,కురిచేడు మండలాలను నూతన జిల్లాలో కలిపితే ఇంకా జిల్లా అభివృద్ధి చెందేదని ఆశాభావం వ్యక్తపరిచారు.. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

# బొంతలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిగం శ్రీనివాసరావు



మార్కాపురం డిసెంబర్ 31 శ్రీ చక్ర మార్కాపురం సీనియర్ నాయకులు. కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీట్రెజరర్ అలాగే జిల్లా కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు అయినటువంటి గౌరవనీయులు శ్రీ బొంతల కృష్ణ ని జిల్లా అధ్యక్షులు శ్రీ సిగ్గేమ్ శ్రీనివాస్ ఆయన గృహం నందు పరామర్శించడం జరిగింది గత కాలం నుంచి ఆరోగ్యం బాగోలేక ఇప్పుడు ఆయన ఆరోగ్యరీత్యా, విశ్రాంతి తీసుకోవడం. జరిగింది, అధ్యక్షులు సేగ్గం శ్రీనివాస్ కృష్ణ కి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, అలాగే సీనియర్ నాయకురాలు గౌరవనీయులు జాతీయ మాజీకౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని అలాగే మార్కాపురం మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిన్నయ్య పలువురు నాయకులు కృష్ణ ని పరమార్శించటం జరిగింది ధన్యవాదాలు.

# రెడ్డి సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మార్కాపురం డిసెంబర్ 31 శ్రీ చక్రమార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఈరోజు రెడ్డి సంగం ఆఫీస్ నందు 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ఈరోజు సభ్యులసమక్షంలో ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క రెడ్డి సంగం నూతన క్యాలెండర్ కి రెడ్డి సోదరులు రెడ్డి సోదరీమణులు క్యాలెండర్ యాడ్స్ కు సహకరించిన వారందరికీ రెడ్డి సంక్షేమ సేవా సంఘం కమిటీ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి వెన్న వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, కుందురు రమణారెడ్డి, గోరంట్ల చిన్న వెంకట్ రెడ్డి , ఆర్వి సుబ్బారెడ్డి ,బత్తుల వెంకట్ రెడ్డి, సిరివెళ్ల రమణారెడ్డి, కందుల బలరాంరెడ్డి, కుందురు సుబ్బారెడ్డి, చదలవాడ రామిరెడ్డి , అన్నపూర్ణ హోటల్ రమణారెడ్డి, మరియు మరికొంత కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తిరుపతిలో స్పోర్ట్స్ సిటీకి భూమి

తిరుపతి, డిసెంబర్ 31ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి జిల్లా దామినేడులో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి భూములు కేటాయించింది. దామినేడులో నేషనల్ స్టాండర్డ్ స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం గతంలో 28.37 ఎకరాల భూమిని ఏపీ టూరిజం అథారిటీకి కేటాయించారు. అయితే ఆ ప్రాజెక్టు దిశగా అడుగులు పడకపోవటంతో.. తాజాగా జరిగిన ఏపీ మంత్రిమండలి సమావేశంలో ఈ భూమిని స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం శాప్‌కు ఇవ్వాలని నిర్ణయించారు ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం లభించటంతో దామినేడులో 28.37 ఎకరాల భూమిని ఉచితంగా శాప్‌కు బదిలీ చేయనున్నారు. మరోవైపు రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. దీనితో పాటుగా ప్రతి నియోజకవర్గంలోనూ క్రికెట్ గ్రౌండ్లు ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# కళ్ళ చుట్టూ డార్క్ సర్కిల్స్ ను కొబ్బరినూనె ద్వారా తొలగించుకోండి

మారుతున్న కాలానుగుణంగా కాలుష్యం దగ్గర నుండి కళ్ళప్పగించి చూసే గాడ్జెట్ స్క్రీన్ల వరకు అనేక అంశాలు కళ్ళ చుట్టూ నల్లటి వలయాలు చేరడానికి కారకాలుగా ఉన్నాయి. ఇవి మీ మొత్తం ముఖాన్ని నిస్తేజంగా చేయడమే కాకుండా నిర్జీవంగా కనిపించేలా చేస్తుంది. కళ్ళ కింద రక్తనాళాలు కుంచించుకు పోవడం, క్రమంగా రక్తప్రసరణ తగ్గడం కారణంగా ఈ సమస్య తలెత్తుతుంది. అధిక ఒత్తిడి, అధిక ధూమపానం మరియు మద్యపానం, నిద్ర లేకపోవడం, పర్యావరణ వినాశక కారకాలు, కాలుష్యం, కట్టెల పొయ్యి వాడకం లేదా ఇతర హార్మోన్ సమస్యలు వంటి వివిధ కారణాల వలన సహజంగా కంటి చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. కొబ్బరినూనె డార్క్ సర్కిల్స్ తగ్గించడంలో సహాయం చేస్తుందా ? కొబ్బరినూనె దాని ప్రభావవంతమైన వైద్య లక్షణాల కారణంగా కాస్మోటిక్ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించబడుతూ ఉందని అందరికీ విదితమే. చర్మానికి ఉపశమనం కలిగించడంతో పాటు కంటి చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలను తొలగించడంలో ఎంతగానో సహాయ పడుతుందని అధ్యయనాల సారాంశం. ప్రధానంగా కొబ్బరినూనె, చర్మంలో తేమ స్థాయిలను పెంచడం ద్వారా రక్తనాళాలని ఉద్దీపన గావించి, రక్త ప్రసరణ సజావుగా జరగడంలో సహాయపడడం ద్వారా, కంటి చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించగలవు. కొబ్బరినూనెలో ఉండే ఆరోగ్యకర కొవ్వు ఆమ్లాలు చర్మం లోపలి చొచ్చుకుపోయి వ్యాప్తి చెందడం ద్వారా, రక్తనాళాలకు పోషకాలను అందివ్వగలదని చెప్పబడింది. నిజానికి, డార్క్ సర్కిల్స్ చర్మంలో తేమ శాతం తగ్గి, అధికంగా పొడిబారడం కారణంగా ఏర్పడుతుంది. కొబ్బరినూనెలోని తేమ లక్షణాలు చర్మాన్ని హైడ్రేట్ చేయడంతో పాటు, తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. క్రమంగా డార్క్ సర్కిల్స్ చికిత్సలో ఉత్తమంగా పనిచేస్తుంది. కొబ్బరి నూనెలోని విటమిన్ – ఇ, చర్మంపై ఫ్రీ రాడికల్స్ (స్వేచ్ఛారాశులు) ప్రభావాన్ని నిరోధిస్తుంది, మరియు ఎండవేడిమి నుండి చర్మాన్నిరక్షిస్తుంది. కొబ్బరి నూనె మసాజ్ : కొబ్బరి నూనెతో కళ్ళ కింద సున్నితంగా మసాజ్ చేయడం ద్వారా చర్మం డీహైడ్రేట్ సమస్యల నుండి బయటపడి, క్రమంగా తేమ స్థాయిలలో పెరుగుదలను చూస్తుంది. చర్మంలో తేమ స్థాయిలు పెరగడం కారణంగా, రక్తనాళాలు విచ్చుకునేలా చేయడంలో సహాయం చేస్తుంది, క్రమంగా రక్తప్రసరణ పెరిగి డార్క్ సర్కిల్స్ తగ్గుముఖం పడుతాయి. సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకుని, ముఖంపై తడిని తొలగించిన పిదప, కొబ్బరి నూనెను కళ్ళ చుట్టూరా వర్తించి, ఒక రాత్రి అలాగే ఉండనివ్వండి. మరుసటి ఉదయం చల్లని, లేదా గోరువెచ్చని నీటితో శుభ్రపరచండి. కొబ్బరి నూనె మరియు పసుపు : ఈ మిశ్రమం కంటి కింద రక్త నాళాలలో, రక్త ప్రవాహాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెలో, చిటికెడు పసుపును కలిపి మిశ్రమంగా చేయండి. ఈ మిశ్రమాన్ని, మీ కళ్ళ క్రింద వలయాలు ఏర్పడిన ప్రాంతంలో వర్తించి, కనీసం 15 నిముషాల పాటు వదిలివేయండి. 15 నిమిషాల తరువాత ఒక కాటన్ బాల్ తీసుకుని, ముఖంపై మిశ్రమాన్ని తొలగించుటకు ఉపయోగించండి. పసుపును ఉపయోగించే క్రమంలో వీలైనంత తక్కువగా ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోండి. లేకపోతే, చర్మం మీద పసుపు రంగు పేరుకునే అవకాశాలు ఉన్నాయి. యాంటి బయాటిక లక్షణాలు ఉన్నాకూడా, పసుపులో చర్మంతో మిళితమైపోయే లక్షణాలు కూడా ఉన్నాయి. కావున వీలైనంత తక్కువ వినియోగించడం మంచిది. కొబ్బరినూనె మరియు బాదంనూనె : బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ చర్మంపై ఫ్రీ రాడికల్స్ కలిగించే నష్టాన్ని, నివారించడంలో ఉత్తమంగా సహాయపడుతుంది. కొబ్బరి నూనెతో పాటుగా దీనిని ఉపయోగించినప్పుడు, కంటి చుట్టూ ఏర్పడిన వలయాలను తొలగించడంలో ప్రభావవంతంగా పని చేయగలదని సూచించబడింది. కొబ్బరి నూనె మరియు బాదం నూనెను సమాన భాగాలుగా తీసుకోండి. ఈ రెండింటిని కలపండి. కళ్ళ క్రింద ఈ మిశ్రమాన్ని వర్తించి, రాత్రిపూట దాన్ని వదిలివేయండి. మరుసటి ఉదయం సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోండి. కొబ్బరి నూనె మరియు ఎసెన్షియల్ ఆయిల్ : కొబ్బరి నూనెలో, ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలను జతచేసి వినియోగించినప్పుడు, అది చర్మంలోనికి పూర్తిగా చొచ్చుకుని పోయి, తేమను పెంచడంలో మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పబడింది. ఒక గిన్నెలో, సమాన మోతాదులో కొబ్బరి నూనె, మరియు మీకు నచ్చిన ఫ్లేవర్లోని



ఎసెన్షియల్ ఆయిల్ జతచేసి మిశ్రమంగా చేయండి. ఈ ఎసెన్షియల్ ఆయిల్, లావెండర్, శాండల్–వుడ్, జాస్మిన్, గ్రేప్–సీడ్ ఆయిల్ మొదలైన రూపాలలో మార్కెట్లో లభిస్తుంది. ఒక కాటన్ బాల్ తీసుకుని, కొబ్బరినూనె మరియు ఎసెన్షియల్ ఆయిల్ మిశ్రమంలో ముంచి మీ కళ్ళ చుట్టూ మిశ్రమాన్ని వర్తించి, 2–3 గంటల పాటు వదిలివేయండి. లేదా మెరుగైన ఫలితాల కోసం ఒక రాత్రి పూర్తిగా వదిలివేయవచ్చు కూడా. మరుసటి ఉదయం చల్లని నీటితో శుభ్రం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చు.

# ముఖం మీది వెంట్రుకలు చర్మం లోపలికి పెరుగుతున్నాయా ? ఈ చిట్కాలు పాటించండి

సాధారణంగా ఒకప్పుడు ప్రజలు క్లీన్ షేవింగ్ ఇష్టపడే వారు. కానీ రాను రాను గడ్డం పెంచుకోడానికే సుముఖత వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే మరో అడుగు ముందుకు వేసి, మీసాలు, గడ్డాలకు కూడా స్టైల్స్ ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనికి కారణం, గడ్డం పూర్తిగా తొలగించినప్పుడు, చర్మం నేరుగా సూర్యునికి ప్రభావితమై చర్మ సంబంధ సమస్యలు వస్తాయని, లేదా స్టైల్, లేదా మొటిమలు కనపడకుండా దాచే ప్రయత్నంగా కూడా కావొచ్చు.

మీరు క్లీన్ షేవింగ్ చేసినప్పుడు, ఒక్కోసారి చిన్ని చిన్ని మొటిమల వలె చర్మం మీద కనిపిస్తూ ఉంటాయి. నిజానికి ఇవి మొటిమలు కావు, సరిగ్గా పెరగని లేదా చర్మం లోపలికి పెరిగిన వెంట్రుకల ఆనవాళ్ళుగా ఉంటాయి. ఇలా లోపలికి పెరిగిన వెంట్రుకలు వంకరగా ఉండడంతో పాటు చర్మం లోపలికి పెరగడం ద్వారా మొటిమల వలె కనిపిస్తుంటాయి.ఇలా చర్మం లోపలికి పెరిగిన వెంట్రుకలు (ఇన్గ్రోన్ హెయిర్) ఒక ఎరుపు రంగు బంప్ వలె ఏర్పడుతాయి. ఇవి మొటిమలను పోలి ఉంటాయి, కొన్ని సమయాల్లో బాధాకరంగా కూడా ఉండవచ్చు. మరియు ఆప్రాంతంలో చికాకు, నొప్పి, దురద మాత్రమే కాకుండా, క్రమంగా వాపుకు కూడా కారణమవుతుంటుంది. షేవింగ్ చేసినప్పుడు, ఇటువంటి రెడ్ బంప్స్ వారి గడ్డం మీద, బుగ్గలు లేదా మెడ ప్రాంతంలో కనపడడం సాధారణంగా ఉంటుంది.నిజానికి ఇది అంత భయపడాల్సిన తీవ్రమైన విషయం కాదు కానీ దురద మరియు నొప్పి కలిగే అవకాశాలు ఉన్నాయి. అదృష్టవశాత్తూ ఇటువంటి సమస్య నుండి బయటపడే క్రమంలో భాగంగా, కొన్ని గృహ చిట్కాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అవేమిటో చూడండి. లోపలికి పెరిగే జుట్టు సమస్యను చికిత్స చేసేందుకు సహాయపడే గృహ చిట్కాలు :1. టీ ట్రీ ? ఆయిల్ : 1. టీ ట్రీ ? ఆయిల్ :టీ ట్రీ – ఆయిల్లో క్రిమినాశక తత్వాలు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇది షేవ్ చేసిన తర్వాత కనపడే మొటిమలను చికిత్స చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ నివారించడానికి సహాయపడుతుంది. నొప్పిని మరియు మంటను తగ్గిస్తుంది.ఎలా తయారు చెయ్యాలి :? 5 చుక్కల టీ ట్రీ – ఆయిల్, 2 టేబుల్ స్పూన్ల శుద్ధిచేసిన నీటికి (మినరల్ వాటర్) జోడించండి.? ఈ రెండింటినీ బాగా కలపండి మరియు షేవింగ్ చేసి శుభ్రపరచిన తర్వాత, చర్మం మీద అప్లై చేసి, 10 నిముషాల పాటు వదిలివేయండి. తర్వాత, మోసరు నీటితో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయండి.? మంచి ఫలితాల కోసం వారంలో కనీసం ఒకటి లేదా రెండుసార్లు చేయండి.2. ఉప్పు : 2. ఉప్పు



:పుప్పొడి లేదా బ్యాక్టీరియా సంబంధిత ఇన్ఫెక్షన్స్ అడ్డుకోవటానికి ఉప్పు సహాయపడుతుంది. వాపును తగ్గించడం ద్వారా నివారణను ప్రోత్సహిస్తుంది.తయారు చేసే విధానం ? కప్పులో గోరువెచ్చని నీటిని తీసుకుని 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలపండి.? ఈ మిశ్రమంలో ఒక కాటన్ బాల్ ముంచి, ప్రభావిత ప్రాంతం నందు సున్నితంగా రుద్దండి.? కొన్ని నిమిషాల పాటు వదిలివేసిన తర్వాత, సాధారణ నీటితో శుభ్రపరచండి.? సమస్య పూర్తిగా పోయేవరకు రోజులో కనీసం రెండు మార్లు చేయండి.3. తేనె : 3. తేనె :తేనె యాంటీ బాక్టీరియా లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది బాక్టీరియాను పెరగకుండా ఆపే శక్తిని కలిగి ఉంటుంది. దీనివల్ల ప్రభావిత ప్రదేశాన్ని ఇన్ఫెక్షన్స్ బారినుండి నివారించగలుగుతుంది. తేనెలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, వాపును తగ్గించడంలో ఎంతగానో సహాయం చేస్తాయి.చికిత్సా విధానం :? ప్రభావిత ప్రాంతం నందు ఒక పొరలా సేంద్రీయ తేనెను వర్తించండి.? 10 నిముషాల పాటు వదిలివేసిన తర్వాత, చల్లటి నీటితో శుభ్రం చేయండి.? సమర్ధవంతమైన ఫలితాలకోసం రోజులో కనీసం మూడు సార్లు చేయడం ఉత్తమంగా చెప్పబడుతుంది.4. వెచ్చని నీరు లేదా ఐస్ క్యూబ్ : 4. వెచ్చని నీరు లేదా ఐస్ క్యూబ్ :ప్రభావిత ప్రాంతంలో సాధారణ లేదా తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటే, వెచ్చని నీటితో అద్దినట్లుగా చేయడం, మరియు కొంచం వెచ్చని నీటిని తాగడం ద్వారా, రక్త ప్రసరణ వేగం మెరుగుపడి, ప్రభావిత ప్రాంతాన్ని శుభ్రపరచడంలో, మరియు నొప్పినుండి ఉపశమనం ఇవ్వడంలో సహాయం చేస్తుంది.తరచుగా చేయడం మూలంగా రెడ్ బంప్స్ నివారించడంలో సహాయపడుతుంది. ఐస్ క్యూబ్స్ వాడకం కూడా నొప్పి, ఎర్రబారడం మరియు వాపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. కనుక ఐస్ క్యూబ్ కూడా ప్రయత్నించవచ్చు. మీరు ఫలితాలు పొందే వరకు అప్పుడప్పుడు ఈచర్యను కొనసాగించండి.5. షుగర్ స్క్రబ్ అద్భుతం, 4 వారాల్లో 23 కేజీలు తగ్గాడు ఈ మాంత్రిక చిట్కాతో! 10.75% బఞనీతీవ. బట్టతలపై జుట్టు తిరిగి పెరిగేందుకు భారతీయులు ఉపయోగించే కొత్త విధానం 5. షుగర్ స్క్రబ్లోపలికి పెరిగిన వెంట్రుకల సమస్యను నివారించడానికి సూచించబడిన చిట్కాలలో ఉత్తమమైనదిగా షుగర్ స్క్రబ్ ఉంది. మృతకణాలను లేదా మృత చర్మాన్ని తొలగించడం, మరియు చర్మం లోపలికి పెరిగిన జుట్టు వెలుపలికి వచ్చేందుకు సహాయం చేయడంలో అద్భుతమైన ప్రయోజనాలను కలిగిఉంటుంది.ఎలా తయారు చెయ్యాలి :? ఒక కప్పు తెల్లచక్కెరను,½ కప్పు ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ నూనెతో జోడించండి.? టీ ట్రీ–ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను అందులో వేసి బాగా కలపాలి.? ప్రభావిత ప్రాంతంలో దీనిని వర్తించి, శాంతముగా మర్దన చేయండి.? గోరు వెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రపరచండి.? ఉత్తమ ఫలితాలకు వారంలో కనీసం ఒకటి లేదా రెండుసార్లు చేయండి.6. బేకింగ్ సోడా: 6. బేకింగ్ సోడా:బేకింగ్ సోడా అంతర్గత ఆరోగ్య, మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్రమంగా ఇది ఎర్రబారడాన్ని తగ్గించి, వెంట్రుకలు లోనికి చొచ్చుకుని పోకుండా నిరోధిస్తుంది.తయారు చేయు విధానం:? 1 టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను, 1 కప్ నీటితో కలపాలి.? ఈ ద్రావణంలో ఒక కాటన్ బాల్ ఉంచి, ప్రభావిత ప్రాంతానికి వర్తించండి.? 5 నిముషాల పాటు వదిలివేసిన తర్వాత, చల్లటి నీటితో శుభ్రం చేయవలసి ఉంటుంది.? ఉత్తమ ఫలితాల కోసం రోజులో రెండు నుండి మూడుసార్లు చేయండి.7. జుట్టు చర్మంలోనికి పెరుగకుండా నివారించడానికి చిట్కాలు 7. జుట్టు చర్మంలోనికి పెరుగకుండా నివారించడానికి చిట్కాలు? జుట్టు చర్మంలోనికి పెరుగకుండా, సమస్య తీవ్రతను తగ్గించడానికి ఒక శుభ్రమైన సింగిల్ బ్లేడ్ రేజర్ ఉపయోగించండి.?

# హెల్తీ హెయిర్ కోసం బొప్పాయి హెయిర్ మాస్క్ ను ట్రై చేయండి

సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే, మీ జుట్టు యొక్క సహజసిద్ధ ప్రకాశక తత్వాలు రోజురోజుకీ తరిగిపోతాయి అనడం జగమెరిగిన సత్యం. క్రమంగా, మీ జుట్టు మందకొడిగా, జీవం లేనిదిగా మరియు గడ్డి వలె తయారవుతుంది. మరియు ఈ జుట్టు సంబంధించిన సమస్యల నుండి బయటపడే క్రమంలో భాగంగా, మనం తరచుగా సెలూన్లకు వెళ్ళడం, అనేక చికిత్సలకు ఉపక్రమించడం మరియు అనేక సూపర్ మార్కెట్లు, బ్యూటీ స్టోర్స్ తిరిగి ఉత్పత్తులను కొనుగోలు చేయడం వంటివి చేస్తుంటాము. కానీ కోల్పోయిన జుట్టను తిరిగి పొందడానికి ఇటువంటి రసాయనాల వాడకాన్ని అనుసరించడం, ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, దుష్ప్రభావాలను కలుగజేస్తూ ఆర్థికంగా కూడా నష్టాన్ని కలుగజేస్తుంది. కావున ముందుగా గృహ చిట్కాల మీద శ్రద్ధ వహించడం ద్వారా, ఇటువంటి దుష్ప్రభావాల నుండి బయటపడే అవకాశాలు ఉన్నాయి. అయినా మీ ఇంటిలోనే అద్భుతమైన సౌందర్య సాధనాలు ఉన్నప్పుడు, వేలకు వేలు రసాయనిక ఉత్పత్తులకు వినియోగించడం వృధానే అవుతుంది. అవునా కాదా ? కొన్ని క్లిష్టమైన పరిస్థితుల్లో మాత్రమే వైద్యుని సూచనలను అనుసరించి చికిత్స తీసుకోవలసి ఉంటుంది. అవి జన్యు సంబంధిత, లేదా ఇతర అనారోగ్య కారణాల వలన కలిగే సమస్యలుగా ఉంటాయి. కానీ అధిక శాతం సమస్యలను ఇంటి చిట్కాలతోనే తొలగించుకోవచ్చు. ఇతర రసాయనిక ఉత్పత్తుల కన్నా, ఇవే అద్భుతంగా పనిచేస్తాయి కూడా. ఈ వ్యాసంలో, డ్రై పపయా హెయిర్ మాస్క్ గురించి చెప్పడం జరిగింది. అది మీ జుట్టు యొక్క ప్రకాశక తత్వాలను పునరుద్ధరిస్తుంది మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడి, పునరుజ్జీవనం గావిస్తుంది. ఈ హెయిర్ మాస్క్ ఎలా తయారు చేయాలో చూద్దాం. ఆరోగ్యకరమైన జుట్టును పొందడం కోసం ఈ డ్రై-పపయా (బొప్పాయి) హెయిర్-మాస్క్ ప్రయత్నించండి : 1. డ్రై పపయా హెయిర్ ? మాస్క్ : కావలసిన పదార్థాలు :½ కప్పు పండిన బొప్పాయి½ కప్పు కొబ్బరి పాలు 1 టీస్పూన్ తేనె తయారుచేయు విధానం : 1. బాగా పండిన



బొప్పాయిని తీసుకుని, దాని తొక్కను తొలగించండి. 2. చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి ఒక బ్లెండర్లో ఉంచండి. 3. తరువాత, బ్లెండర్లోకి తాజా కొబ్బరి పాలను జోడించండి. 4. చివరగా, బ్లెండర్లో కొన్ని చుక్కల ముడి తేనెను జోడించండి. 5. మృదువుగా పేస్ట్ వలె తయారయ్యే వరకు కలుపుతూ ఉండండి. 6. తర్వాత ఈ మిశ్రమాన్ని శుభ్రమైన గిన్నెలోకి తీసుకోండి. ఎలా అప్లై చేసుకోవాలి : 1. మీ జుట్టును విభాగాలుగా విభజించండి. 2. ఒక సున్నితమైన బ్రష్ సహాయంతో మీ జుట్టు విభాగాల్లో బొప్పాయి మాస్క్ వర్తించడం ప్రారంభించండి. 3. మీరు మీ జుట్టు యొక్క మూలాల నుండి జుట్టు కొనల వరకు మాస్క్ వర్తించారని నిర్ధారించుకోండి. 4. 30 నుండి 45 నిముషాల పాటు పొడిబారే వరకు అలాగే వదిలివేయండి. వీలయితే మీ జుట్టును కవర్ చేయడానికి షవర్ టోపీని ఉపయోగించండి. 5. 45 నిమిషాల తరువాత సల్ఫేట్ రహిత షాంపూతో, సాధారణ నీటిలో మీ జుట్టును శుభ్రపరచండి. లేదా సీకాయ వంటి సహజసిద్ధ పదార్థాలతో తలస్నానం చేయండి. 6. వారంలో కనీసం ఒకరోజు ఈ పద్దతిని అవలంభించడం ద్వారా ఉత్తమమైన ప్రయోజనాలను పొందగలరని సూచించబడినది. 2. బొప్పాయి యొక్క ప్రయోజనాలు : బొప్పాయి జుట్టు పెరుగుదలను ఆరోగ్యకర రీతిలో జరిగేలా ప్రోత్సహిస్తుంది. మరియు జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడంలో ప్రభావాలను కలిగి ఉంటుంది. బొప్పాయి, మెగ్నీషియం, రాగి, పొటాషియం మరియు ం, అ విటమిన్లు వంటి పోషకాలను సైతం కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. చుండ్రు నివారణకు కూడా గొప్ప పరిష్కారంగా ఉంటుంది. బొప్పాయి, తలపై కాలుష్యం వంటి అంశాల కారణంగా తలెత్తే చర్మ వ్యాదులని నిరోధించడానికి సహాయపడే ఎంజైమ్స్ కలిగి ఉంటుంది. చిన్న మొత్తంలో ఉపయోగించినప్పుడు నిర్జీవమైన జుట్టుకు జీవాన్నిచ్చే కండిషనర్ వలె పనిచేస్తుంది కూడా. 3. కొబ్బరిపాల ప్రయోజనాలు : సౌందర్య సాధనాలలో కొబ్బరి నూనె ప్రయోజనాలు అందరికీ తెలిసినవే. ముఖ్యంగా జుట్టు సంబంధిత సమస్యలను రూపుమాపేందుకు ఉత్తమమైన ప్రయోజనాలను కలిగి ఉంటాయని చెప్పబడింది. కొబ్బరి పాలు విటమిన్ ఇ మరియు ఆరోగ్యకర ఊఆఒ కొవ్వులను కలిగి ఉంటాయి. కొబ్బరి పాలు జుట్టు మెరుపును పునరుద్ధరించేలా, జుట్టు కుదుళ్ళలోనికి చొచ్చుకుపోతాయి. మీ జుట్టును మసాజ్ చేయడానికి కొబ్బరి పాలను ఉపయోగించడం ద్వారా, స్కాల్ప్ మరియు చుండ్రు వంటి సమస్యల నుండి సానుకూల ఫలితాలను పొందవచ్చు. డాక్టర్లు విస్తుపోయారు! అద్భుత ఉత్పత్తితో 4 వారాల్లో 23 కేజీలు తగ్గాడు! 100కిలోల నంచి 64 కిలోలకు, కేవలం 30 రోజుల్లోనే ఉ 4. తేనెతో కూడిన ప్రయోజనాలు : తేనే మీ జుట్టుకు ఒక సహజ సిద్ధ మాయిశ్చరైజర్ వలె పరిగణించబడుతుంది. క్రమంగా మృదువైన మరియు పోషకమయమైన జుట్టును పొందడంలో ఉత్తమంగా పని చేస్తుంది. దీనిలోని అనామ్లజనకాలు ఈ ఫలితాలకు కారణం. మీ రెగ్యులర్ షాంపూలో కొన్ని చుక్కల తేనెను జత చేయడం ద్వారా కూడా జుట్టుకు పోషకాలను అందివ్వవచ్చు. ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆహార, ఆరోగ్య, జీవన శైలి, ఆధ్యాత్మిక, వ్యాయామ, లైంగిక తదితర విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసంపై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింది వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

# ముఖంపై చర్మరంధ్రాలు అధికంగా ఉన్నాయా ? అయితే ఈ ముల్తాని మట్టి మరియు నిమ్మ ఫేస్ ?పాక్ ప్రయత్నించండి.

మన చర్మం – ముఖ్యంగా మన ముఖం, మెడ మరియు వీపు పైభాగం ? ఎక్కువ స్థాయిలో దుమ్ము, ధూళి మరియు వాహన కాలుష్యానికి ప్రతిరోజూ బహిర్గతమవుతుంది. వీటికి తోడుగా శరీరంలో కించిత్తు సారం కూడా లేకుండా పీల్చిపిప్పి చేసే సూర్యుడు ఎటుతిరిగీ ఉన్నాడు. క్రమంగా ఈ కారకాలు మన చర్మాన్ని నిస్తేజంగా చేయడంతో పాటు, తరచుగా జిడ్డు సమస్యలకు, మృతకణాలు పెరగడానికి, మరియు చర్మ రంధ్రాలకు కూడా కారణంగా పరిణమిస్తుంటుంది. అటువంటి సమయాల్లో వాటిని తగ్గించుకునే ప్రయత్నాల మీద దృష్టి సారించడం జరుగుతుంటుంది. క్రమంగా జిడ్డు చర్మం నుండి ఉపశమనం పొందడం మరియు మృత కణాలను చర్మ రంధ్రాల నుండి తొలగించడం మీద ఎక్కువగా ఫోకస్ పెడుతాము. అవునా? కొందరైతే తీవ్ర స్థాయిలో చర్మ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటూ కెమికల్ పీలింగ్, బొటాక్స్ వంటి రసాయనిక చికిత్సా విధానాలకు సైతం మొగ్గుచూపే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో భాగంగా రసాయనిక ఉత్పత్తుల మీద ఆధారపడకుండా, కొన్ని చిన్న చిన్న గృహ చిట్కాలతోనే సమర్థవంతమైన ఫలితాలు పొందగలిగే అవకాశాలు కూడా ఉన్నాయని మరచిపోకూడదు. ఎప్పటికప్పుడు సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోవడం అన్నిటికన్నా



ముఖ్యమైన చర్య. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మం డీ హైడ్రేట్ కాకుండా చేస్తూ, మృతకణాల బారినుండి కాపాడుతుంది. కానీ కేవలం నీటితో ముఖం కడిగితే సరిపోతుందా ? అస్సలు కాదు! చర్మరంధ్రాలను దూరం చేయడానికి కొన్ని అదనపు చర్యలకు కూడా ఉపక్రమించవలసి ఉంటుంది. ముఖ్యంగా ఇంట్లో సహజసిద్ధమైన పదార్థాలతో చేయగలిగే హోమ్–మేడ్ ఫేస్ మాస్క్. ఇంటి చిట్కాలతో చర్మ రంధ్రాల నుండి ఉపశమనం! ఎలా ? ఇంటిలోనే తయారుచేసే ఈ ఫేస్ మాస్క్లు మీ వంటగదిలోని కొన్ని సాధారణ ప్రాథమిక పదార్థాలను ఉపయోగించి తయారు చేస్తారు. ఇవి తక్కువ ఖర్చుతో కూడుకుని, సమర్థనీయమైన ఫలితాలను ఇచ్చేవిలా ఉంటాయి. మరియు తయారు చేయడం ఎంత సులభమో, వినియోగించడం కూడా అంతే సులభంగా ఉంటుంది. రసాయనాలు లేని గృహోపకరణాల నుండి, ఎంపిక చేయబడిన పదార్థాల నుండి తయారు చేసే మాస్క్ కాబట్టి, ఎటువంటి రసాయనిక దుష్ప్రభావాలు కూడా తలెత్తనివిగా ఉంటాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## బీభత్సంగా ఆర్‌సీబీ.. తుది జట్టు అంచనా ఇదే!

18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచింది. గతంలో మూడు సార్లు(2009, 2011, 2016) చేజారిన కప్‌ను ఈసారి ఒడిసిపట్టుకున్న ఆర్‌సీబీ.. తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకుంది. ఈ విజయంతో కోహ్లీ కెరీర్‌లో లోటుగా ఉన్న ఐపీఎల్ టైటిల్ కూడా వచ్చి చేరింది. ఈ గెలుపు స్ఫూర్తితోనే అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌లో విజేతగా నిలవాలనే పట్టుదలతో ఆర్‌సీబీ ఉంది.ఐపీఎల్ 2026 మినీ వేలం నుంచే ఆ దిశగా అడుగులు వేసింది. కత్తిలాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్టు బొక్కలను పూడ్చుకుంది. ముఖ్యంగా జట్టుకు భారంగా మారిన లివింగ్ స్టోన్‌ను వదిలేసి భారత పేస్ ఆల్‌రౌండర్ అయిన వెంకటేశ్ అయ్యర్‌ను రూ.7 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. బ్యాకప్ బెంచ్ కోసం లెఫ్టార్మ్ పేస్ ఆల్‌రౌండర్ మంగేష్ యాదవ్‌ను రూ. 5.20 కోట్లకు కొనుగోలు చేసిన ఆర్‌సీబీ.. జాకబ్ డఫీ (రూ. 2 కోట్లు), సాత్విక్ దేశ్వాల్ (రూ. 30 లక్షలు), జోర్డాన్ కాక్స్ (రూ. 75 లక్షలు), విక్కీ ఓస్ట్వాల్ (రూ. 30 లక్షలు), విహాన్ మల్హోత్రా (రూ. 30 లక్షలు), కనిష్క్ చౌహాన్ (రూ. 30 లక్షలు) ఆటగాళ్లను తీసుకుంది.ఐపీఎల్ 2026 మినీ వేలం తర్వాత ఆర్‌సీబీ సమతుల్యంగా కనిపిస్తోంది. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, రజత్ పటీదార్‌లతో టాప్ ఆర్డర్ బీభత్సంగా ఉంది. వెంకటేశ్ అయ్యర్ రాకతో జట్టు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ ఆప్షన్ పెరిగింది. క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చే టీమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ వంటి పవర్ హిట్టర్లు.. జోష్ హాజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ వంటి సీనియర్ పేసర్లతో టీమ్ సమతూకంగా ఉంది. కృనాల్ పాండ్యా, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్‌లతో స్పిన్ విభాగం పటిష్టంగా ఉంది. పేరున్న స్పిన్నర్ లేకపోవడం.. స్టార్ పేసర్ యశ్ దయాల్ వివాదంలో చిక్కుకోవడమే జట్టు బలహీనతగా కనిపిస్తోంది.గత సీజన్ తరహాలోనే విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఓపెనర్లుగా బరిలోకి దిగనుండగా.. దేవదత్ పడిక్కల్‌ను ఇంపాక్ట్ సబ్‌గా బ్యాటింగ్ ఆడించనున్నారు. రజత్ పటీదార్, వెంకటేశ్ అయ్యర్, జితేశ్ శర్మ మిడిలార్డర్‌లో ఆడనుండగా.. టీమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా ఆల్‌రౌండర్లు బరిలోకి దిగనున్నారు. జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. దేవదత్ పడిక్కల్ స్థానంలో సుయశ్ శర్మ ఇంపాక్ట్ సబ్‌గా ఆడుతాడు. ఎక్స్‌ట్రా పేస్ ఆల్‌రౌండర్ కావాలనుకుంటే రొమారియో షెఫర్డ్ బరిలోకి దిగుతాడు. అప్పుడు దేవదత్ పడిక్కల్ బెంచ్‌కు పరిమితం కావాల్సి వస్తుంది. ఫిల్ సాల్ట్ బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమవుతాడు.



ఆర్‌సీబీ తుది జట్టు(అంచనా)విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్(కెప్టెన్), వెంకటేశ్ అయ్యర్, జితేశ్ శర్మ, టీమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్.

సుయాశ్ శర్మ(ఇంపాక్ట్ సబ్)

ఆర్‌సీబీ పూర్తి జట్టు:రజత్ పటీదార్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టీమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, జాకోబ్ బెతెల్, జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిక్ సలామ్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ, వెంకటేష్ అయ్యర్ , జాకబ్ డఫీ, సాత్విక్ దేశ్వాల్, మంగేష్ యాదవ్ , జోర్డాన్ కాక్స్ , విక్కీ ఓస్ట్వాల్, విహాన్ మల్హోత్రా , కనిష్క్ చౌహాన్.

## సూర్యతో అలాంటి సంబంధాలు లేవు: స్టార్ హీరోయిన్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో తనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడని బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో సూర్య తనకు తరుచూ మెసేజ్‌లు చేసేవాడని ఆమె చెప్పిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ వ్యాఖ్యలను తప్పుడుగా అర్థం చేసుకున్న కొందరు నెటిజన్లు.. సూర్య మామూలోడు కాదంటూ కామెంట్ చేశారు.మరికొందరు మాత్రం పబ్లిసిటీ స్టంట్ అంటూ ఖుషీ ముఖర్జీపై విమర్శలు గుప్పించారు. దాంతో తన వ్యాఖ్యలపై ఖుషి ముఖర్జీ వివరణ ఇచ్చుకుంది. 'మా మధ్య ఏమీ లేదు. మేం జస్ట్ స్నేహితులం మాత్రమే. ఆ సమయంలో తాను ఒక మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాడు. అతని ఓటమి నన్ను ఎంతో బాధించింది. అప్పుడే మెసేజ్‌లు చేసుకున్నాం. అంతకుమించి మా మధ్య ఏం లేదు. అతను నాకు మంచి స్నేహితుడు మాత్రమే.'అని ఖుషి ముఖర్జి స్పష్టం చేసింది.ఓ ఇంటర్వ్యూలో ఏ క్రికెటర్‌తోనైనా డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అని ఒక మీడియా ఈవెంట్‌లో ఖుషీ ముఖర్జీకి ప్రశ్న ఎదురైంది. 'చాలా మంది క్రికెటర్లు నా వెంటపడ్డారు. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఒకరు. నేను ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలని అనుకోవడం లేదు. అయితే సూర్యకుమార్ యాదవ్ గతంలో నాకు తరచూ మెసేజ్‌లు చేసేవాడు. ఇప్పుడు మేం కాంటాక్ట్‌లో లేము. నన్ను ఎవరితోనూ లింక్ చేసి మాట్లాడటం నాకు నచ్చదు.'అని ఖుషీ ముఖర్జి మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి.కోల్‌కతాకు చెందిన ఖుషీ ముఖర్జీ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ బుల్లితెరపై కూడా సుపరిచితురాలే. 2013లో 'అంజల్ తురై' అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించారు. తెలుగులో 'దొంగ ప్రేమ', 'హార్ట్ ఎటాక్' వంటి చిత్రాల్లో నటించారు. ఎం టీవీ 'స్ప్లిట్స్‌విల్లా 10', 'లవ్ స్కూల్ 3' వంటి షోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.'బాల్వీర్ రిటర్న్స్'లో జ్వాలా పరిగా, 'కహత్ హనుమాన్ జై శ్రీరామ్' వంటి పౌరాణిక సీరియల్స్‌లోనూ నటించారు. ఖుషీ ముఖర్జీ తరచుగా తన బోల్డ్ ఫ్యాషన్, వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. అయితే ఈ వ్యాఖ్యలపై సూర్యకుమార్ యాదవ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు.





## హైదరాబాద్‌పై కృనాల్ సెంచరీ.. బరోడా భారీ స్కోర్..

రాజ్‌కోట్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆటగాడు కృనాల్ పాండ్యా అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజరే ట్రోఫీలో బరోడా జట్టు తరఫున పరుగుల వరద పారిస్తున్నాడు. ఎక్కువ బంతితో ప్రత్యర్థులను భయపెట్టే కృనాల్.. ఈ టోర్నీలో బ్యాట్‌తోనూ రాణిస్తున్నాడు. ఈ టోర్నీలో వరుసగా బెంగాల్‌పై 57, ఉత్తర్‌ప్రదేశ్‌పై 82 పరుగులు చేసి కృనాల్.. డిసెంబర్ 31 హైదరాబాద్‌పై సెంచరీతో కదం తొక్కాడు. కేవలం 63 బంతుల్లోనే 18 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 109 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కృనాల్‌తో పాటు ఓపెనర్ నిత్య పాండ్యా(122), అమిత్ పాసి(127) సెంచరీలతో చెలరేగడంతో బరోడా 5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 417 పరుగులు చేసింది. భారీ లక్ష్య చేధనకు బరిలోకి దిగిన హైదరాబాద్ 23 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే హైదరాబాద్ జట్టుకు ఇంకా 239 పరుగులు కావాల్సి ఉంది.



## న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్... జట్టులోకి షమీ




హైదరాబాద్: టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ దేశ వాళీ క్రికెట్ లో అద్భుతమైన ప్రదర్శనలు చేస్తున్నాడు. దీంతో టీమిండియా జట్టులోకి షమీని తీసుకోవాలని మాజీలు, క్రికెట్ పండితులు కోరుతున్నారు. చివరిసారిగా ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో షమీ ఆడారు. అప్పటి నుంచి జట్టులోకి తీసుకోలేదు. ఫిట్‌నెస్ సమస్యలతో గత కొంత కాలంగా ఇబ్బందిపడుతున్నాడు. దీంతో అతడు జట్టు దూరం కావాల్సి వచ్చింది. దేశ వాళీలో బౌలింగ్ విభాగం నుంచి మంచి ప్రదర్శన చేసిన తరువాత కూడా జట్టులోకి తీసుకోకపోవడంతో బిసిసిఐ సెలక్షన్ కమిటీపై విమర్శలు వస్తున్నాయి. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో భారత జట్టు వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు షమీని ఎంపిక చేయాలని మాజీలు డిమాండ్ చేస్తున్నారు. బిసిసిఐ వర్గాలు మేరకు షమీపై చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. అతడి పిట్‌నెస్‌పై అందోళన చెందుతున్నట్టు సమాచారం. కివీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు సెలక్ట్ చేశారనుకో... 2027లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడే అవకాశాలను కొట్టి పారేయలేమని బిసిసిఐ వర్గాలు పేర్కొన్నట్టు సమాచారం. 2023 వన్డే వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్లు షమీ తీసిన విషయం తెలిసిందే. హార్థిక్ పాండ్యా గాయం కావడంతో జట్టులో చేరి అద్భుతమైన ప్రదర్శన చేసి సెలక్టర్ల నోర్లు మూయించాడు. ఇప్పటికి అతడిని వన్డే జట్టులోకి తీసుకోకపోవడానికి కారణాలు మాత్రం తెలియడం లేదని మాజీలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. న్యూజిలాండ్ సిరీస్‌కు బుమ్రా విశ్రాంతి కల్పిస్తుండడంతో షమీని తీసుకునే అవకాశాలు పక్కగా ఉన్నట్టు సమాచారం.

## 2025 అన్నీ ఇచ్చింది.. మా తదుపరి లక్ష్యం అదే: హర్మన్‌ప్రీత్ కౌర్



ఈ ఏడాది(2025) తమకు అద్భుతంగా సాగిందని భారత మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. వన్డే ప్రపంచకప్ గెలవడంతో పాటు చిరస్మరణీయమైన విజయాలను అందుకున్నామని సంతోషం వ్యక్తం చేసింది. నూతన సంవత్సరంలో టీ20 ప్రపంచకప్ గెలవడమే తమ తదుపరి లక్ష్యమని చెప్పుకొచ్చింది. శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌ను 5-0తో క్లీన్ స్వీప్ చేసిన అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడింది.'ఈ ఏడాది(2025) మాకు అద్భుతంగా సాగింది. మా కష్టానికి ఈ ఏడాది తగిన గుర్తింపు లభించింది. ఈ సంవత్సరం మేం అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాం. మేం చాలా టీ20 క్రికెట్ ఆడాం. మా స్ట్రైక్‌రేట్లు, ప్రమాణాలను పెంచడం గురించి మా కోచ్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ చాలా సంతోషంగా ఉన్నారు. మేం ఆ ప్రమాణాలను నెలకొల్పాలనుకున్నాం.భవిష్యత్తులో ఈ సిరీస్ విజయాన్ని ఒక ఉదాహరణగా తీసుకొని ముందుకు వెళ్లాలనుకుంటున్నాం. ఒక బ్యాటర్‌గా జట్టుకు బలాన్ని అందించడం నా బాధ్యత. వన్డేల నుంచి టీ20లకు మారడం అంత సులువు కాదు. కానీ ఆడటానికి ప్రతీ ఒక్కరూ ఎంతో ఉత్సాహం చూపించారు. ఈ సిరీస్ గెలిచేందుకు మేం కష్టపడ్డాం. అన్నీ అనుకున్నట్లు జరిగినందుకు సంతోషంగా ఉంది. మాకు ఎంతో ముఖ్యమైన డబ్ల్యూపీఎల్‌ను ఆస్వాదిస్తాం. వచ్చే 6 నెలలు మాకు చాలా కీలకం. మేం కష్టపడి పనిచేస్తూ మా ప్రమాణాలను మరింత పెంచుకోవాలనుకుంటున్నాం.'అని హర్మన్‌ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.శ్రీలంకతో తిరువనంతపురం వేదికగా జరిగిన ఐదో టీ20లో సమష్టిగా రాణించిన భారత్ 15 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్(43 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 68) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 160 పరుగులు చేసి ఓటమిపాలైంది. దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, స్నేహ్ రాణా, వైష్ణవి శర్మ, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసారు.

## దుమ్మురేపుతున్న కావ్య పాప టీమ్..!

సౌతాఫ్రికా 20 లీగ్ 2025- 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ దుమ్మురేపుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ కావ్య పాప్ టీమ్ సత్తా చాటింది. రెండు మ్యాచ్‌లకు రెండు గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.డిసెంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభమవ్వగా.. మరుసటి రోజు పార్ల్ రాయల్స్‌తో తొలి మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 137 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. భారీ విజయంతో ఈ టోర్నీలో శుభారంభం చేసింది.49 పరుగులకే ఆలౌట్..ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 186 పరుగులు చేసింది. జోర్డాన్ హెర్మెన్(62 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. డికాక్(42) మెరుపులు మెరిపించాడు. అనంతరం పార్ల్ రాయల్స్ 11.5 ఓవర్లలోనే 49 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అన్రిచ్ నోర్జ్(4/13) నాలుగు వికెట్లు తీయగా.. ఆడమ్ మిల్నే, తారింధు రత్‌నాయకే రెండేసి వికెట్లు పడగొట్టారు.సోమవారం ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 48 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. డికాక్(77), బ్రిట్జ్‌కే(52) హాఫ్ సెంచరీలతో రాణించారు.అనంతరం ప్రిటోరియా క్యాపిటల్స్ 18 ఓవర్లలో 140 పరుగులకు కుప్పకూలింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లు తీయగా.. రత్‌నాయకే రెండేసి వికెట్లు పడగొట్టాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయం సాధించడంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కావ్య పాప టీమ్‌కు తిరుగులేదని, సన్‌రైజర్స్ తమ్ముడు దుమ్మురేపుతున్నాడని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.అరంగేట్ర ఎస్ఏ20 సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్ ఈస్టైర్న్ కేప్.. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. ముచ్చటగా మూడో సీజన్‌లో ఫైనల్ చేరి టైటిల్ గెలవాలనే కసితో ఉంది.








# ఆ టాలెంటెడ్ డైరెక్టర్ తో మాస్ మహారాజా మూవీ?



మాస్ మహారాజా రవితేజ గత కొన్ని సినిమాలుగా వరుస ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్నారు. అప్పుడెప్పుడో వచ్చిన ధమాకా తప్పించి ఆ తర్వాత అతన్నుంచి వచ్చిన సినిమాలన్నీ నిరాశ పరుస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ రవితేజ ఫలితంతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రస్తుతం రవితేజ నుంచి భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమా రాబోతుంది. సంక్రాంతి కానుకగా భర్త మహాశయులకు విజ్ఞప్తి కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించగా, సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతో ఎలాగైనా మంచి హిట్ అందుకుని సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని రవితేజ భావిస్తున్నారు. అందుకే భర్త మహాశయులకు విజ్ఞప్తి ఫలితం మాస్ మహారాజాకు ఎంతో కీలకం కానుంది. శివ నిర్వాణతో రవితేజ మూవీ ఈ సినిమా తర్వాత రవితేజ, శివ నిర్వాణతో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని, దీనికి ఇరుముడి అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. శివ నిర్వాణ మూవీతో పాటూ రవితేజ మరో సినిమాను కూడా లైన్ లో పెట్టినట్టు టాలీవుడ్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. రవితేజకు కథ చెప్పిన వివేక్ ఆత్రేయ విభిన్న జానర్లలో సినిమాలు తీసి టాలెంటెడ్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయబోతున్నారని తెలుస్తోంది. సరిపోదా శనివారం తర్వాత వివేక్ ఎవరితో సినిమా చేస్తాడా అని అందరూ అనుకున్నారు కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి అప్డేట్ లేదు. కానీ రీసెంట్ గా వివేక్ రవితేజను కలిసి ఓ కథ చెప్పారని, ప్రాజెక్ట్ ఆల్మోస్ట్ కన్ఫర్మ్ అయిందని అంటున్నారు. శివ నిర్వాణ సినిమా అయిపోయాకే వివేక్ ఆత్రేయ సినిమా పట్టాలెక్కుతుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. మరి వివేక్ రవితేజకు ఎలాంటి సినిమాను ఇస్తారో చూడాలి.

# థియేటర్లలో ఫ్లాప్.. ఓటీటీలో టాప్ ప్లేస్



థియేటర్స్ లో రిలీజ్ అయిన దాదాపు అన్ని సినిమాలు.. ఓటీటీలో రిలీజ్ అవుతాయన్న విషయం తెలిసిందే. అయితే హిట్ అయిన సినిమాలకు మాగ్జిమమ్ ఓటీటీలో సూపర్ రెస్పాన్స్ వస్తుంది. కానీ థియేటర్స్ లో కొన్ని నిరాశపరిచిన చిత్రాలు మాత్రం అప్పుడప్పుడు ఓటీటీలో అదరగొడుతుంటాయి. భారీ రెస్పాన్స్ ను సంపాదించుకుని షాక్ ఇస్తాయి. ఇప్పుడు అదే సీన్ మళ్ళీ రిపీట్ అయింది. ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ విషయంలో సేమ్ అలాగే జరిగింది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లీడ్ రోల్ లో ఫ్యాన్ బయోపిక్ గా రూపొందిన ఆ సినిమా.. నవంబర్ 27న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ అయింది. విమర్శకుల ప్రశంసలతోపాటు మంచి రివ్యూలు, రేటింగ్ లను మూవీ అందుకుంది. సినిమా బాగుందని అంతా చెబుతున్నా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. మొదట్లో కాస్త సాలిడ్ గానే వసూళ్లు వచ్చినప్పటికీ.. ఆ తర్వాత మెల్లగా తగ్గిపోయాయి. దీంతో రివ్యూస్, రేటింగ్స్ పాజిటివ్ గానే ఉన్నా.. కమర్షియల్ గా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ ఫ్లాప్ గా నిలిచిందని చెప్పాలి. అయితే థియేటర్స్ రిలీజ్ అయిన నెల లోపే ఓటీటీలోకి వచ్చేసింది సినిమా. ఆంధ్ర కింగ్ తాలూకా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్ ఫ్లిక్స్ సంస్థ దక్కించుకోగా.. ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, నాలుగు వారాల్లోనే ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పుడు సినీ ప్రియులను ఓటీటీలో తెగ మెప్పిస్తోంది ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ. నెట్ ఫ్లిక్స్ లో పెద్ద ఎత్తున వ్యూస్ ను అందుకుంటోంది. అంతే కాదు.. కొన్ని దేశాల్లో నెట్ ఫ్లిక్స్ చార్ట్ లో టాప్ ప్లేస్ లో కొనసాగుతూ దూసుకుపోతోంది. దీంతో ఇప్పుడు ఆ విషయం అటు సోషల్ మీడియాతోపాటు ఇటు టాలీవుడ్ సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. అయితే చాలా మంది ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రం ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటన వచ్చినప్పుడు.. కచ్చితంగా నెట్ ఫ్లిక్స్ లో సినిమా మంచి వ్యూస్ అందుకుంటుందని ఎక్స్పెక్ట్ చేశారు. అదే విషయాన్ని అప్పుడు కామెంట్స్ రూపంలో చెప్పారు. కట్ చేస్తే.. ఇప్పుడు అదే జరిగింది. దీంతో అనుకున్నట్లు జరిగిందని ఇప్పుడు నెటిజన్లు చెబుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. కన్నడ నటుడు ఉపేంద్ర రియల్ లైఫ్ హీరో క్యారెక్టర్ పోషించగా.. ఆయన ఫ్యాన్ గా రామ్ కనిపించారు. ఆయన సరసన భాగ్యశ్రీ బొర్సే హీరోయిన్ గా నటించారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ పి దర్శకత్వం వహించిన ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి గ్రాండ్ గా నిర్మించారు.

# నాగ్ తో సినిమాపై అనిల్ క్లారిటీ



టాలీవుడ్ లో రాజమౌళి తర్వాత అపజయమెరుగని డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో మన శంకరవరప్రసాద్ గారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. జనవరి 12న మన శంకరవరప్రసాద్ గారు రిలీజ్ కానుండగా అందరికీ ఈ మూవీపై మంచి అంచనాలున్నాయి. ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్ గా సంక్రాంతి స్పెషల్ సాంగ్ ఆల్రెడీ సినిమా నుంచి రిలీజైన రెండు సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రాగా తాజాగా థర్డ్ సింగిల్ ను రిలీజ్ చేశారు. చిరంజీవి, వెంకటేష్ పై తెరకెక్కిన ఈ సంక్రాంతి స్పెషల్ సాంగ్ ఫ్యాన్స్ ను బాగా ఆకట్టుకుంటుంది. మాస్ బీట్, పండగ వాతావరణంతో పాటూ ఇద్దరి హీరోల ఎనర్జీ సాంగ్ ను ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్ గా నిలిపాయి. ఈ సాంగ్ తర్వాత మూవీపై ఇంకా బజ్ పెరిగింది. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో అనిల్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొస్తున్న అనిల్ కు రీసెంట్ గా ఓ ఇంట్రెస్టింగ్ ప్రశ్న ఎదురైంది. ఆల్రెడీ వెంకటేష్, బాలకృష్ణ, వెంకటేష్ లాంటి టాలీవుడ్ లోని సీనియర్ హీరోలతో సినిమాలు చేశారు. మరి నాగార్జునతో ఎప్పుడు అని అడగ్గా దానిపై అనిల్ క్లారిటీ ఇచ్చారు. హలో బ్రదర్ లాంటి సినిమా చేస్తా ఈ విషయాన్ని అందరూ అడుగుతున్నారని, అవకాశమొస్తే కచ్చితంగా చేస్తానని, ఆయనతో కూడా చేస్తే టాలీవుడ్లోని సీనియర్లందరితో సినిమాలు చేసినట్టు అవుతుందని, రానున్న రెండు మూడేళ్లలో ఏమైనా కుదురుతుందేమో చూద్దామని, ఛాన్స్ వస్తే ఆయనతో హలో బ్రదర్ లాంటి సినిమా చేస్తానని చెప్పారు. అనిల్ చెప్పినట్టు ఆ ఛాన్స్ వస్తే మాత్రం నాగ్ ఖాతాలో ఓ మంచి సినిమా పడే అవకాశముంటుంది. కాగా అనిల్, వెంకీతో ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు చేయగా, బాలకృష్ణతో భగవంత్ కేసరి చేశారు. ఇప్పుడు చిరూతో మన శంకరవరప్రసాద్ గారు చేశారు. నాగ్ ను కూడా కవర్ చేస్తే నలుగురు సీనియర్ స్టార్లతో సినిమాలు చేసిన రికార్డును ఖాతాలో వేసుకోవచ్చు.






# స్వాతిరెడ్డికి పెద్ద ఛాన్సే ఇది!



బెంగుళూరు బ్యూటీ రెబా మోనికా జాన్ 'స్వాతి రెడ్డి' పాటతో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. ఒక్క పాటతో కుర్రాళ్లనందర్నీ ఓ రేంజ్ లో ఊపేసింది. డీజే బ్యాండ్ లోనూ స్వాతిరెడ్డి ఓ బ్రాండ్ గా మారిపోయింది. అందం, అభినయం రెబాకు అదనంగా కలిసొచ్చిన అంశాలు. దీంతో రెబా గురించి సెర్చింగ్ కూడా ఇంటర్నెట్ లో పెరిగింది. కానీ ఆ క్రేజ్ తో టాలీవుడ్ లో కొత్త అవకాశాలైతే అందుకోవడంలో వెనుకబడే ఉంది. రెబా టాలీవుడ్ జర్నీ మూడేళ్ల క్రితమే మొదలైంది. 'బూ' అనే చిత్రంతో లాంచ్ అయింది. కానీ ఆ సినిమా వైఫల్యంతో వెలుగులోకి రాలేదు. 'సామజవరగమన'తో పేరు దక్కించుకుంది. ఆ సినిమా ఇంకా పెద్ద సక్సెస్ అవ్వాలి. కానీ అందరికీ కనెక్ట్ అవ్వలేదు. ఆ తర్వాత 'మ్యాడ్ స్క్వేర్' లో స్పెషల్ సాంగ్, సింగిల్ చిత్రంలో గెస్ట్ అపిరియన్స్ తో మెప్పించింది. ఈ రెండు సిని మాల తర్వాత తెలుగులో అవకాశాలే అందుకోలేదు. తమిళ, మలయాళంలో కూడా సినిమాలు చేసింది. కానీ అవేవి రెబాకు అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ కోలీవుడ్ లో మాత్రం దళపతి విజయ్ కథనాయకుడిగా నటిస్తోన్న 'జన నాయగన్' లో మాత్రం ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో హీరోయిన్ గా పూజాహెగ్డే నటించినా? రెబా కూడా కీలక పాత్ర కావడంతో ఆసక్తికరంగా మారింది. రెబా మోనికాజాన్ కెరీర్ లో బిగ్ ఛాన్స్ ఏదైనా ఉంది? అంటే అది 'జన నాయగన్' చిత్రంగానే చెప్పాలి. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు అంతకంతకు పెంచేసాయి. ఓ వైపు తెలుగు సినిమా 'భగవంత్ కేసరి'కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. కానీ మేకర్స్ మాత్రం ధృవీకరించలేదు. దీంతో ఇదో సస్పెన్స్ గా మారింది. రీమేకా? లేక పొలిటిక్ బ్యాక్ డ్రాప్లో విజయ్ రాజకీయ జీవితాన్ని భవిష్యత్ లో పెట్టుకుని తెరకెక్కిస్తున్నారా? ఇలా చాలా సందేహాలే ఉన్నాయి. వీటన్నింటికి తెర పడాలంటే రిలీజ్ వరకూ ఆగాల్సిందే. అంత వరకూ మేకర్స్ రివీల్ చేసే అవకాశం లేదు. అందుకు ఛాన్స్ ఉంటే దర్శకుడు హెచ్ . వినోధ్ ఇప్పటికే చెప్పేసేవాడు. ఈ విషయంలో తొలి నుంచి సస్పెన్స్ క్యూరియాసిటీ మెయింటెన్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. నటుడిగా విజయ్ చివరి చిత్రం కావడంతో? ఫ్యాన్స్ భారీ ఎత్తున హడావుడి చేస్తున్నారు. మరి ఈ సినిమా రెబా మోనికా జాన్ కెరీర్ కు ఎంత వరకూ కలిసొస్తుందో చూడాలి.

# న్యూ ఇయర్ కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్న ఆలియా!



కొత్త ఏడాది కొత్త సినిమా కథలతో ప్రేక్షకులను మెప్పించడానికి ఎంతో మంది సెలబ్రిటీలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా రెబల్ స్టార్ ప్రభాస్ ను మొదలుకొని నవీన్ పోలిశెట్టి వరకు.. ఇలా ఎంతోమంది యంగ్ హీరోలు తోపాటు మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, వెంకటేష్ లాంటి సీనియర్ హీరోలు కూడా తమ సినిమాలతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇకపోతే హీరోలే కాదు హీరోయిన్లు కూడా తమ సినిమాలతో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ ఏకంగా డబుల్ ట్రీట్ ఈ న్యూ ఇయర్ కి ఇవ్వడానికి సిద్ధమయ్యింది. ఆమె ఎవరో కాదు అందాలతార ఆలియా భట్. మహేష్ భట్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆలియా భట్ తన అందంతోనే కాదు నటనతో కూడా అందరిని అబ్బురపరిచింది. ముఖ్యంగా హీరో రేంజ్ లో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టేస్తూ నేషనల్ అవార్డులతో పాటు ఫిలింఫేర్ అవార్డుల కోసం అనేక ప్రశంసలు కూడా అందుకుంది ఆలియా భట్. హిందీలోనే సినిమాలు చేస్తూ అక్కడే పరిమితం కాకుండా తెలుగులో ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలలో కూడా నటించి, తెలుగు ప్రేక్షకులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా కొత్త ఏడాది ఏకంగా రెండు చిత్రాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అయ్యింది. ఇకపోతే గత ఏడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఆలియా భట్ ఈ ఏడాదిలో కూడా తెరపైకి రావాల్సి ఉన్నా షూటింగ్ ఆలస్యంతో పాటు ఇతర కారణాల వల్ల థియేటర్లలో ఆమె సందడి కనిపించలేదు. అలా ఈ ఏడాది ప్రేక్షకులను పలకరించని తారలలో ఒకరిగా నిలిచింది

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**